# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

*Hundred and Eigth day of the Fiart Session of the Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 11th July, 1968.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Reduction of Land Revenue

2596—

5349 (P) Q.—Sarvasri N· Raghava Reddy (Nakrekal) and S. Vemayya (Sarvepalli) :—Will the hon· Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) The steps taken so far by the Government for the reduction of land revenue to the wet lands under the minor irrigation sources depending on rainfall under section 15 Land Revenue Assessment (Enhancement) Act, 1967 ;

(b) The criteria adopted to declare them as precarious sources

(c) Whether the copies of instructions issued by the Board of Revenue to prepare the lists of precarious sources will be placed on the Table of the House·

(d) Whether it will not amount to a breach of the assurance given to the Assembly to collect the land revenue without reducing it so far as per section 15 ?

The Minister for Revenue and Civil Supplies (Sri V·B. Raju) :- (a) In respect of Andhra area, a notification under section 15 (1) of the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967 was issued in G. O. Ms· No. 378 dated 18-4-68 and published in Extra-ordinary issue of the Andhra Pradesh Gazette dated 22-4-1968, granting reduction of land revenue and additional land revenue by 25% for the wet lands which are served by rainfed tanks receiving supply of water from a source other than a river and which ordinarily has capacity to supply water for a period of three months and less and

described in the settlement or resettlement registers of the villages as class V or precarious sources.

In respect of Telangana area, the lists of precarious sources are being prepared by the Collectors and the issue of a notification will be considered as soon as the lists are finalised by the Collectors. As the preparation of these lists is likely to take time the Government ordered as a measure of adhoc relief that in such cases the collections should be limited to the sums that would have been payable under the Act of 1962.

(b) Rainfed tanks deriving supply of water from a source other than a river and which ordinarily have capacity to supply water for a period of 3 months or loss will normally be treated as precarious sources.

(a) In Andhra area, these sources will be those which are denoted as class V sources or precarious sources in the village Settlement or Resettlement registers.

(b) In Telangana area, no uch classification obtains and these sources have therefore to be determined now. The Government prescribed certain guide lines for the determination of the precarious sources.

(c) Yes.

(d) Collection of land revenue and additional land revenue in full in respect of the lands under precarious sources of irrigation will be effected only after the notification reducing the land revenue and additional land revanue by suitable percentage for the lands, are issued by Government. Where excess amounts are paid steps will be taken to adjust them.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE ANSWER TO CLAUSE (c) OF L.A.Q.No. 5319-P STARRED (*2596)

Instructions to prepare the lists of precarious sources of Irrigation.

*Extract of Para 17 of Memo. No. 3316-N/67-5/dt.2-11-1967*

17. Precarious sources concession :—Government by notification under section 15 (1) of the Act propose to grant a percentage remission on the Land Revenue and Addl. Land Revenue payable under the Act in respect of wet lands registered under precarious sources of irrigation. By precarious sources of irrigation are intended to include V class irrigation sources and registered as such in the Settlement Registers, that is to say, rain-fed tanks with capacity for supplying water for 3 months and less. Such sources have been classified in the Settlement accounts in the Andhra area and as no such classification obtains in the Telangana area action will have to be taken to determine and notify such sources. Government consider that the most relevant data for determining precarious sources in the Telangana could be readily gathered from the Khartewar registers and that a classification of such sources could be attempted on the basis of that data. As such sources would for the most part be those with ayacuts about 100 acres and less, an enquiry may appropriately be limited to the sources which are now under the control of the

Panchayat Samithis and Zilla Parishads. Statements will have to be prepared in the form given below in respect of all rain-fed tanks transferred to Panchayat Samithis and Zilla Parishads as the case may be gathering the particulars from the Kharthewar statements and the remission accounts for 5 years prior to 1966.

| Year | Name of the tank | Normal depth of the tank | Depth upto which the tank was filled in | | | | Total | Extent irrigated | Extent for which remission was given | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | June | July | Aug. | Sept. | | | | |
| (1) | (2) | (3) | (4)a | (4)b | (4)c | (4)d | (5) | (6) | (7) | (8) |
| 1961-62 | | | | | | | | | | |
| 1962-63 | | | | | | | | | | |
| 1963-64 | | | | | | | | | | |
| 1964-65 | | | | | | | | | | |
| 1965-66 | | | | | | | | | | |
| Total Average for 5 years | | | | | | | | | | |

*Note* :-These sources will not include tanks fed by Rivers, Nalas or other sources.

Tahsildars should prepare the above statements carefully and submit the same to the Revenue Divisional officers, who after due scrutiny submit proposals to the Collector for declaring the sources as precarious in cases where-

(i) The average of the total of columns 4 (a), 4 (b), 4 (c) and 4 (d) i. e., column 5, is less than twice the normal depth of the tank in column 3; and

(ii) The average extent covered by remissions, partial or full, as shown in column 7 is not less than 20 per cent of the area irrigated for the 5 years as noted in column 6.

It may be noted that the latter condition regarding the grant of remission is intended to furnish corroborative evidence of the source being precarious. The Collector shall finalise the list in consultaion with the Executive Engineer, Zilla Parishad and submit the list to the Government through the Board of Revenue for notification under section 15 (1) of the Act.

(ఎ) ఆంధ్రప్రదేశ్‌లో Additional Land Revenue Enhancement Act,1967 శాసనంలో ఉన్న 15 వ సెక్షన్ ఒకటవ sub-section క్రింద ప్రభుత్వం ఎక్కడైనా రైతులకుయిబ్బంది కలుగుతూ ఉన్నట్లయితే ఈ శాసనం అమలుచేయడంలో నష్టం కలుగుతూ ఉన్నట్లయితే, కష్టం కలుగుతూ ఉన్నట్లయితే కొంత పరిహారం యివ్వవచ్చునని ఉన్నది. ఆ ప్రకారం precarious socurces అనే పదం తీసుకొని మూడు నెలలుగాని అంతకు తక్కువకాలంగాని నీళ్ళిచ్చే చెరువులు కుంటలు వీటిక్రింద సాగుబడి అయ్యేమాగాణి భూమికి 25 వంతులు, అంటే

enhancement చేసిన తరువాత standard land assesment మీద ఆ percentage చేసిన తరువాత దానిలో 25 % ఆంధ్ర ప్రాంతంలో, records లో register అయిన class 5 sources క్రింద ఉన్న భూమికి తగ్గించ వలసిందిగా ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. తెలంగాణాలో ఆంధ్ర ప్రాంతంలోవలె గ్రామాధికారుల లెక్కలలో, records లో class 5 sources అని, ఈవిధంగా లేదు. తెలంగాణా లెక్కలలో వేరేవిధంగా ఉన్నాయి. కార్తివారి basis మీద ఉన్నాయి. ఆంధ్రలో ఉన్న పద్ధతిని తెలంగాణాలో కూడ అనుసరిద్దాము అంటే వీలులేకుండా పోయింది. కలెక్టర్లకు వ్రాయబడ్డది. కొన్ని సూచనలు వారికి చేస్తూ ఆ సూచనల ప్రకారం precaious sources ఏవో తెలియచేసి నట్లయితే దానిని పరిశీలించి వెంటనే orders యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను. అందుచేత తెలంగాణాలో 1962 వ శాసనం క్రింద ఎదైతే వసూలు చేయబడ్డదో అంతకన్న వసూలు చేయవలసిన అవసరం లేదు. ఎక్కువ వసూలుచేసిన దానిని suspense account క్రింద ఉంచవలసిందని, తొందరగా తెలంగాణాలో Precarious sources ఏవో finalise చేయబడు తుంది. ఎక్కడైనా ఎక్కువ వసూలు అయినట్లయితే దానికి adjust చేయబడుతుంది.

### RELIEF FOR LANDS UNDER PRECARIOUS SOURCES

2597—

*6531 Q.—Sri B. Ratnasabhapathi (Rajampeta) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) the number of pattadars who have been benefited under the relief announced by the Government concerning precarious sources and the amount involved ; and

(b) the criteria fixed for assessing the precariousness of the source and how many sources are there in each district in the State ?

Sri V. B. Raju :—The information is not readily available, Sir. It will be known after the Jamabandis which are in progress are completed.

(b) A statement showing the criteria prescribed to determine the precarious nature of the sources was placed on the Table of the House with reference to clause (c) of L. A. Q. No. 5349-P (starred) given notice by Sri N. Raghava Reddy, M. L. A., The number of precarious sources in each district in the State is not readily available.

శ్రీ ఎస్. వేమయ్య :—తెలంగాణాకు ఆంధ్రకు classifications సమన్వయం ఎట్లా కుదర్చాలని ఆలోచిస్తున్నారు. Class 4, class 5 అనేది ఆంధ్ర area లో ఎన్నిమాసాలు water ఉంటాయి అదే category లో యిక్కడ వచ్చేటటువంటివి ఏమి ? ఈ రెండింటికి సమన్వయం కుదిరే ఏర్పాటు ఉన్నదా! Suspension అన్నారు. వసూలుచేయడం. తరువాత suspense account లో పెట్టడం అన్నది more or less, వసూలుచేసిన దాని క్రిందనే అవుతుందికదా! suspension అనే పద్ధతి లేకుండా suspend account వసూలు చేయకుండా ఉండేదానికి ఏదైన ఈ ప్రభుత్వం ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఆంధ్ర ప్రాంతంలో ఉన్నది నేను మనవి చేశాను. Class-5 మూడు నెలలు యిచ్చేది అనేది ఉన్నది. Class-4 యిప్పుడు నాదగ్గర లేదు. అంతకన్న ఎక్కువకాలం దానిక్రింద నీరువస్తుందని తెలంగాణాలో ఆ పద్ధతి మీదలేదు. కార్తివారీ పద్ధతిఉన్నది. ప్రతికార్తిలో ఎంతలోతు నీరు చెరువులో ఉంటుంది. అంతవరకే ఉన్నది. ఆ classification లేదు. రెండవది suspend account అంటే-demand ఉంటుందిగదా! 67 శాసనం క్రింద ఎంత రావాలో అంత demand notice ఇవ్వబడుతుంది. కాని వసూలు చేసేటప్పుడు 1962 వ శాసనం క్రింద చేసిన లెక్కఉన్నది. పోల్చుకొని చూచినట్లయితే 1962వ శాసనం క్రింద తక్కువ చేయబడ్డది. అప్పుడు concessions వచ్చినాయి. కాని కోర్టు ఆ శాసనం కొట్టేసినది. అంత వసూలు చేసి తక్కినది demand ప్రకారం రావలసింది వసూలు చేయకుండా decision తీసుకొనేంతవరకు suspension లో ఉంచమని చెప్పినాము.

శ్రీ బి రత్న సభాపతి :— ఇందులో supply చేసిన note లో settlement records లో class 5 గా classification చేసిన sources 3 months supply కంటె తక్కువ ఉన్నటువంటి sources 100 acres ఆయకట్టుకు మించకుండా ఉన్నటువంటి sources నే precarious sources గా పరిగణించాల్సినట్లుగా యిందు తో specify చేశారు. Settlement accounts చేసి 100 years పైన అయింది. 100 years కంటె ఎక్కువ ఆయకట్టు చెరువులు యిప్పుడు slit up అయి పోయి 3 మాసాలు కూడ నీళ్ళు లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి అవి కూడ precarious sources క్రింద వస్తున్నవా లేదా అనే విషయాన్ని విచారించి వాళ్ళకు న్యాయం జరపడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా ?

శ్రీ వి. బి. రాజు :— 100 acres విషయం యిది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి వస్తుంది. జిల్లా పరిషత్‌కు, పంచాయితీ సమితులకు handover చేయబడిన irrigation sources 100 ఎకరాల లోపు అని అన్నాము. ఈ precarious character 100 ఎకరాల లోపల ఉన్న sources కే ఉండవచ్చుననే అంచనా కాని this ayacut is no basis at all I am making it sure, Sir ఊరికే ఏదో కొంత guide line మోస్తరుగా అనుకొంటున్నాము. రెండవది, ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినది ఈ మధ్య resettlement కాక పోవడంవల్ల 34 నుంచి class 4 sources గా ఉన్నవి కూడ ఆంధ్ర ప్రాంతంలో class 5 కావచ్చు slitup అయిపోయి. వాటిని విచారించవలసి ఉంది. మొట్ట మొదట ఈ కార్యక్రమం పూర్తి చేసి class 5 sources అన్ని base చేసి ఆ రకంగా ఎటువంటి sources ఏమిటి అని examine చేస్తామని నేను promise చేస్తున్నాను. consultative committees ను కూడ consult చేసి ఏ విధంగా చేయాలనో అది కూడ విచారణ చేసి న్యాయాన్ని కలుగ జేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—కలెక్టర్సును లిస్టుస పంపించమన్నారు. ఎంత మంది లిస్టుస పంపించారు ? ఎన్ని రాలేదు ? 62 నుండి తీసుకోమని, మిగతాది సస్పెన్స్‌లో వుంచమని చెప్పామంటున్నారు. మొత్తం రిపోర్టుస తెప్పించి ఫైనలైజ్ చేస్తారా ?

శ్రీ ఏ. బి. రాజు :— అన్ని జిల్లాలనుంచీ యింకా రాలేదు. కలెక్టరు రిపోర్టుపై ఆధారపడి చేస్తే ఒక్క సోర్సుకు కూడా కన్సెషన్ దొరకదు. కారణమేమంటే— వెనక రెమిషన్ యిచ్చింది, లేనిచో అయినారు సంవత్సరాల నుంచీ చూపించమన్నాం. ఒక చోట రెమిషన్ ఇవ్వలేదు అంటే అక్కడ చెరువులో నీళ్ళు వున్నట్లేగదా. అందువలన, ఆ ఎవిడెన్స్ వుపయోగపడదు. దానివలన రైతులకు నష్టం జరుగుతుంది కాబట్టి ఆ ఎవిడెన్స్‌పై ఆధారపడవద్దని చెప్పాము. రైతులకు న్యాయం జరగాలనే చూస్తున్నాం. 62 అని ఎందుకు పెట్టామంటే— 62 లో రైతులకు కన్సెషన్ దొరికింది. అందుచేత, రైతులకు బాధకలగని పద్ధతిలో చేయాలని ఆలోచిస్తున్నాం.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్) :— మెజరింగ్ రాడ్ ఏది ఉపయోగిస్తే రైతులకు ఉపయోగపడుతుందో తెలియజెయ్యలేదు. ఒకటి రెండు నెలలకంటే చెరువులలో నీళ్లు వుండనివి కొన్ని వున్నాయి. బావుల ద్వారా చేసుకొనడానికి వారు కష్టపడుతున్నారు. ఈ సమస్యను న్యాయంగా పరిష్కారం చేయడం కొరకు ప్రతి తాలూకా స్థాయిలోనూ సమితి ప్రెసిడెంటు, యం. ఎల్. ఏస్, రెవిన్యూ ఆఫీసర్ కూర్చుని, పరిశీలన చేసి మూడు నెలలకు తక్కువగా వున్న సోర్సెస్ ఏవో డిటర్మిన్ చేసేందుకు గాను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ వి. బి. రాజు :— నేను మనవిజేశాను. కన్సల్టేటివ్ కమిటీస్‌తో కన్సల్ట్ చేయాలన్నారు. తెలంగాణా సభ్యులవద్ద ఏవైనా సూచనలు వుంటే వాటిని కూడా సంతోషంతో ప్రభుత్వం స్వీకరిస్తుంది. రైతులకు న్యాయం జరగాలని, ఎక్కడా వాటిని విమర్శించే అవకాశం వుండకూడదనే ఉద్దేశంతోనే యీ కన్సెషన్ యివ్వడం జరిగింది.

ఒక గౌరవసభ్యుడు :— గౌరవనీయులైన మంత్రి గారు విశాఖ జిల్లాలలో పర్యటించారు. అక్కడి క్లాస్—4 సోర్సెస్ క్రింద పంటలు పాడైపోయిన సంగతి వారికి తెలుసు. అక్కడ యీ కన్సెషన్ వర్తింప జేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— దీనికి నేను సమాధానం మనవిజేసివున్నాను. తెలంగాణాలో ప్రికేరియస్ సోర్సెస్ ఏవో తెలుసుకున్న తరువాత, గవర్నమెంటు ఆ స్కీము గురించి కన్సిడర్ చేయడానికి పూనుకుంటుంది.

శ్రీ ఆర్. మహేంద్రనాథ్ (అచ్చంపేట):— తెలంగాణాలో కూడా జమాబందీ రెండు రకాలుగా వసూలైనది. ప్రికేరియస్ సోర్సెస్ యింకా నిర్ణయం కాలేదు. ఇది జరిగిన తరువాత ఆ హెచ్చింపులోని ముదరాను తిరిగి యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ వి. బి. రాజు :— కిస్తులవారీగా వసూలు చేశారు, కొన్నిచోట్ల జమాబందీ జరిగిన మాట వాస్తవమే. ఎక్కడయినా ఎక్కువ వసూలు చేసి వున్నట్లయితే అకౌంట్‌లో ఎడ్జస్ట్ చేయబడుతుంది.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— మూడు నెలలకుపైన, నాలుగు నెలలకు లోపల వుండేవాటిని క్లాస్—4 సోర్సెస్‌గా చేసి వున్నారు. ఇది కూడా

ప్రికేరియస్‌సోర్స్‌గా వున్నది. అట్లాగాకుండా, నాలుగును కూడా యిందులో చేర్చడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—క్లాస్–5 కి యిక్కడ డిక్లేర్ చేశాము. సిట్లిప్ అయినచోట్ల వసూలు చేయడం లేదు.

శ్రీ ఎ. మాధవరావు :—నాలుగు నెలలకు, మూడు నెలలకు పెద్ద తేడా వుండదు కాబట్టి, అది కూడా ఆలోచించవచ్చు గదా.

శ్రీ వి. బి. రాజు :—ఇంతవరకూ యీవిధంగా అనుకున్నాం. దీనిని తరువాత చూద్దాం.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అనుచితమైన జలాధారాల విషయంలో—ఆంధ్ర ప్రాంతంలో మూడు మాసాలవరకూ నీళ్లు రావడం లేదు, క్లాస్–5 అన్నారు ; ఈ రెంటినీ కలపడంవల్ల, యీ రెంటి కండిషన్సూ పూర్తి అయితేనే అవి అనుచితమైన జలాధారాలక్రిందకు వస్తున్నవి. దానికిబదులు, మూడు మాసాలుగాని, లేక క్లాస్–5 అని అంటే కనీసం క్లాస్–4 లో వున్నప్పటికీ కొంతవరకైనా న్యాయం జరుగుతుందని మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిని అంగీకరించారా ? తెలంగాణా విషయం వారు యింకా నిర్ధారణ చేయలేదు. ఎడ్‌హాక్ జి. ఓ. ఒకటి యిచ్చారు. దాని క్రింద జరుగుతున్నది. అనుచిత జలాధారాల నిర్ణయం విషయంలో—తెలంగాణాలో ఫైనల్‌గా నిర్ణయం కావడం కొరకు—కన్‌సల్‌టేటివ్ కమిటీస్‌తోపాటుగా అవసరమైతే అధికారులు, అనధికారులతో ఒక కాన్‌ఫరెన్సు పిలిచి నిర్ణయించడానికి పూనుకుంటారా ?

శ్రీ వి. బి. రాజు :—గౌరవసభ్యులు చెప్పిన దానితో నేను ఒప్పుకుంటాను. అందరితోనూ కన్‌సల్ట్ చేసే చేస్తాం. అవసరమైతే తెలంగాణా రీజినల్ కమిటీని కన్‌సల్ట్ చేయమంటే చేస్తాం.

శ్రీ బి. గంగ సుబ్బరామురెడ్డి (కాళహస్తి) :— ప్రికేరియస్ సోర్‌సెస్ విషయంలో—మూడు నాలుగు నెలలు నీళ్ళు వుండడమంటే—వర్షాకాలంలో నీళ్ళు సరిపోతున్నవిగాని, ఎండాకాలంలో వుండవు. బావులక్రింద చేసుకుంటే, నీళ్ళు అప్పుడు వున్నా, లేకపోయినా రెండవ క్రాప్‌కు కూడా చార్జెస్ వసూలు చేస్తాం అంటున్నారు. వారు వేస్తున్న కమర్షియల్ క్రాప్స్, వారి పరిస్థితిని అన్ని విషయాలనూ దృష్టిలోకి తీసుకుని దానికి కొంత రెమిషన్ యిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— గౌరవసభ్యులు సెపరేట్‌గా యీ క్వొశ్చన్‌కు సంబంధించి డిటెయిల్డ్‌నోట్ ఒకటి యిస్తే నేను ప్రభుత్వంతో పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :—తూర్పుగోదావరి జిల్లాలోని మెట్టజిల్లా—ప్రత్తిపాడు, తాలూకా, పెద్దాపురం తాలూకాలో హెచ్చుభాగం, రాజమండ్రి తాలూకాలో కొంత భాగం, పిఠాపురం, ఎల్లవరం తాలూకాలలో హెచ్చుభాగం క్లాస్–5ను అనుసరించివస్తాయి. అక్కడ రైతులు కలెక్టరుకు

పెటిషన్ పెట్టుకుంటే విచారించి టాక్సు తగ్గించడానికి ఆలోచిస్తారా; లేక డైరెక్టుగా కలెక్టరుగారినే ఆ మెట్ట తాలూకాల పొజిషను ఏమిటో ఎంక్వయిరీ చేసి న్యాయం చేయమని ఆదేశిస్తారా?

శ్రీ వి. బి. రాజు :—ప్రత్యేకంగా కలెక్టర్లు ప్రభుత్వానికి వ్రాయవలసిన అవసం లేదు. క్లాస్–ఎ సోర్స్ క్రింద వున్న భూమి ఏమిటో రెవిన్యూ రికార్డులో వున్నది. ఆటోమెటిక్‌గా, ఎవరి పర్మిషనూ అవసరం లేకుండానే వాటికి రెమిషన్ దొరుకుతుంది.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :—ప్రికేరియస్ సోర్స్ అనే ప్రాంతంలో— ఉదాహరణకు అనంతపురం జిల్లాలో అప్పర్ పెన్నార్ క్రింద 65 చట్టం ప్రకారం అదనంగా బరువు పడుతుందని ప్రభుత్వం ఏడున్నర రూపాయలు— అదనంగా చెల్లించేదానిని— రద్దు చేసినట్లుగా యిచ్చారు. కె. యం. గాని తహసిల్దారుగాని అదేమీ లేదు అంటున్నారు. దానిని క్లారిఫై చేస్తారా?

శ్రీ వి. బి. రాజు :—ఏడున్నర రూపాయలు— వాటర్ రేట్ ఎక్కువ వేశారు; దానిపై ఎన్‌హాన్స్‌మెంట్ లేదు. అంటే— పది రూపాయిలు యిది వరకు ఎసెస్‌మెంట్ వుందనుకోండి. ఏడున్నర రూపాయిలు ఎక్కువ వేశారు అంటే— పదిహేడున్నర అవుతుంది, 35 కాదిప్పుడు. ఈ సెంట్ పర్సెంట్‌లో— పది ప్లస్ పది, ఇరవై ప్లస్ ఏడున్నర ఇరవై ఏడున్నర అవుతుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (వుయ్యూరు) :— కృష్ణా జిల్లా నందిగామ తాలూకాలో చెరకు వేసినచోట 70, 80 రూపాయిలు వసూలు చేశారు. అది రైతుల నుండి వసూలు చేసిన పన్ను. దానిని తిరిగి ఆ రైతులకు యిప్పించడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ వి. బి. రాజు:— అది షుగర్ కేన్ సెస్ విషయం. రిప్రజెంటేషన్ వచ్చింది. సెక్రెటరీని విచారించమన్నాను. అది ప్రత్యేకంగా పరిశీలిస్తాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— తెలంగాణా ఏరియాలో యింత వరకూ ప్రికేరియస్ లిస్టు తయారుకాలేదు అన్నారు. అవి ఎప్పుడు తయారవుతాయి? 1962 ఆక్టు ప్రకారం వారికి బెనిఫిట్ జరుగుతుంది అన్నారు. ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా తెలంగాణా ఏరియాలో యీ బెనిఫిట్ కొంచెమైనా ఎక్కువగా వున్నదా?

శ్రీ వి. బి. రాజు :—మనవి జేశాను. రైతులకు న్యాయం జరగడానికి అన్ని స్థాయిలలో నుండీ ఆలోచన జరుగుతున్నది. ఏ కన్‌సెషన్ అయితే 62 ఆక్టు క్రింద దొరికిందో అది ఖాయం చేస్తూ, ఆ ప్రకారంగా వసూలు చేయమన్నాం. తక్కినది సస్పెన్స్‌లో పెట్టమన్నాం. అది ఏ పద్ధతిలో, ఏట్లా చేయాలనేది యిప్పుడే నేను చెప్పలేను

శ్రీ పి. గోవర్ధన రెడ్డి (మునుగోడు) :— ఈ ప్రికేరియస్ సోర్సెస్ విషయంలో నల్లగొండ జిల్లాలో చాల అన్యాయం జరిగింది. వంద ఎకరాలు

చెరువు క్రింద వుంది కాబట్టి తప్పకుండా నాలుగైదు నెలలైనా పారుతుంది అనే దృష్టితో ప్రికేరియస్ సోర్సుగా డిక్లేరు చేయకుండా వుంచారు. ఆ విధంగా కాకుండా కాచ్‌మెంటు ఏరియా తీసుకొని, రెయిన్ ఫాల్ ఎంత వున్నది, చెరువు కెపాసిటీ ఎంత వుంది— ఇవన్నీ చూచిన తరువాత సైంటిఫిక్‌గా ఎన్ని ఎకరాలు పారుతుందనేది చూచి డిక్లెర్ చేస్తే బాగుంటుంది. తెలంగాణా ఏరియాలలో మూడు నెలల కంటె తక్కువ వున్నవి ప్రికేరియస్ సోర్సెస్ అని, చిత్తూరు జిల్లాలో రెండు నెలల కంటె తక్కువ వున్నవి కూడ ప్రికేరియస్ సోర్సెస్ అని గవర్నమెంటు డిక్లెర్ చేసినట్లు తెలుస్తోంది. అది కరెక్టా?

శ్రీ వి. బి రాజు :— నల్లగొండ నుంచి వచ్చిన ప్రపోజల్స్ ప్రభుత్వం ఒప్పుకోలేదు. దీనివల్ల రైతులకు న్యాయం కలుగకపోవచ్చునని ఒప్పుకోలేదు. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోబడతాయి.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి) :— మంత్రిగారు ఆంధ్రకు సంబంధించినంతవరకు మూడు నెలల నీరు వుండేవి అని పెట్టారు. రత్నసభాపతి గారు చెప్పినట్లు ఎప్పుడో 30 సం.ల క్రిందట చేసిన పరిస్థితి యిది. ఆంధ్ర ఏరియాలో ఇప్పటి వాస్తవ పరిస్థితి— అక్కడ మూడు నెలలు నీరు వస్తున్నదా లేదా అనేది ఇప్పుడే ఎందుకు విచారించకూడదు? వంద ఎకరాలనే లిమిట్ పెట్టడం చాల అన్యాయం. రాయలసీమకు సంబంధించినంతవరకు పెద్ద పెద్ద చెరువులకు కూడ నీరు రావడంలేదు, రెమిషను సాధారణంగా దొరకడం లేదు. ఆంధ్రలో కూడ పరిశీలన యిప్పుడే ఎందుకు చేయించకూడదు?

శ్రీ వి. బి. రాజు :— అసలు వంద ఎకరాల పరిమితి లేదు. అది గైడ్ లైన్‌గా తెలంగాణాలో ఎంక్వయిరీ కోసం గాని అసలు ఆయకట్టు బేసిస్ లేదు. 500 ఎకరాలున్నప్పటికీ కూడ ప్రికేరియస్ సోర్సెస్ అయినట్లయితే తప్పకుండా కన్సెషను దొరుకుతుంది. ప్రభుత్వం వెంటనే యిప్పుడే పని చేపట్టలేదు. మూడు నెలల లోపల నీరు అనేది క్లాస్ 5 సోర్సు— ఇది సక్రమంగా అమలు జరిగిన తరువాత ఎంక్వయిరీ తీసుకోడానికి ప్రయత్నం చేస్తామని చెప్పాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—ఏడున్నర రూపాయల అడిషనల్ అసెస్మెంటు అట్లాగే వుంచుతామని చెబుతున్నారు. 1956 స్టాండర్డ్ జేషను యాక్టు ప్రకారం కొన్ని ఇంప్రూవ్‌మెంట్సు చేశాము కాబట్టి ఏడున్నర రూపాయలు చేశామంటున్నారు. ఇంప్రువ్‌మెంట్సు కోసం బెటర్మెంటు లెవీ చేస్తున్నాముకదా మరి ఏడున్నర రూపాయల అడిషనల్ అసెస్మెంటు వేయవలసిన పని ఏమి వుంది? కడపజిల్లా కె. సి. కెనాల్, లోయర్ సగిలేరు ప్రాజెక్టులకు వర్తిస్తుంది కాబట్టి యీ ఏడున్నరరూపాయలు తీసేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ప్రభుత్వానికి దీని విషయంలో రిప్రజెంటేషను వచ్చింది. ప్రభుత్వం పరిశీలించింది. కడప జిల్లాకలెక్టరు [illegible] కూడ ఇంటర్ ప్రెటేషను యివ్వబడింది. పునః పరిశీలన కావాలని కోరి[illegible]

గౌరవసభ్యులతో చర్చించడానికి తయారుగా వున్నాను—కాని యీ విషయం ప్రభుత్వం పరిశీలించింది.

శ్రీ ఆర్. మహానంద (వర్ని) :—ఈ లిస్టు ఎప్పుడో తాతలనాడు తయారుచేసినది. టేకన్ ఓవర్ ఎస్టేట్సు, యీనాములు—వీటిలో నెల కాగు, 15 రోజులుకూడ లేకుండావున్నా శిస్తు వసూలుచేస్తున్నారు. గొప్పోళ్ళ పీపుల్ ఆ ప్రాంతములో వుండేవారు వర్షపాతము మున్నగునవి గమనించి మళ్ళీ సరిగా చేయకపోతే చాల అన్యాయం జరుగుతుంది. త్వరలోనే రైతులనుకూడ కలిపి ఒక ఎక్స్‌పర్ట్స కమిటీ వేసి పునరాలోచన చేస్తారా?

శ్రీ పి. బి. రాజు :—ఎక్స్‌పర్ట్స కమిటీగూడ అవసరం లేదు. అక్కడ వున్న స్థానిక అధికారులకు ఉత్తరువు యిచ్చి క్లాసు 4 సోర్సెస్‌కూడ ఎగ్జామిన్ చేయవలసిందని, అటువంటి కారెక్టరు వున్నదా, లేకపోతే క్లాస్ 5 సోర్సెస్‌గా డిక్లేర్ చేయవచ్చా అనే విషయాన్ని తరువాత చెకప్ చేస్తామని మనవిచేశాను. తాతలనాటినుంచి కాదు. ముత్తాతలనాటినుంచీ వున్నది.

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్లాపూర్) :—ప్రికేరియస్ సోర్సెస్ అనేది ఇప్పటికీ తేల్చనప్పుడు శిస్తు వసూళ్ళకు చట్టం అమలుచేయడానికి పూనుకోవడం వల్ల వచ్చే అనర్థకాలు చాలా వుంటాయి. ఇదివరకు శిస్తు రద్దు అయినతరువాత, మరొక శిస్తు చట్టం వచ్చిన తరువాత లెక్కల గందరగోళంకానక్కరలేకుండా, ఒక యాక్టు చేసినప్పుడు దానికి కావలసిన సమాచారం సకాలంలో సేకరించడం పూర్తిచేసిన తరువాతనే యాక్టు అమలుజరపడమనేది సరైన పద్ధతి కాదా?

శ్రీ పి. బి రాజు :—1967 వ సంవత్సరం యాక్టును అమలుచేయడం అశాస్త్రీయం కాదు. శాస్త్రీయమే. రెండవది, 62 వ సం. యాక్టు కొట్టేసిన దానిని ఆధారంచేసుకోవడంలేదు. 62 యాక్టు ప్రకారం వసూలుచేసిన 5 సం.ల లెక్కలు వున్నాయి. నిజంగా వారికి కన్సెషను దొరికింది. 67 యాక్టువల్ల ఎక్కువ అవుతున్నది కనుక వసూలుచేసి, లెక్కలు సరిగా వున్నాయి కనుక గత 5 సం.లలోకూడ ఏమీ కాంప్లికేషను రాకుండా సులభసాధ్యమైనది 1967 యాక్టు క్రింద 1962 యాక్టుకంటె తక్కువ వసూలుఅయినట్లయితే 1962 యాక్టును ఆధారం చేసుకొని ఎక్కువ వసూలుచేయవద్దు అని .. ....

శ్రీ బి. నరసింహారెడ్డి :—ఆ సోర్సెస్ తేల్చనప్పుడు పోల్చుకునేది ఎట్లా?

శ్రీ పి. బి. రాజు :—67 యాక్టుక్రింద కన్సెషను దొరికితే ఏ సోర్సుక్రింద భూమికి అయినా 62యాక్టు ఆధారంచేసుకొని ఎక్కువ వసూలుచేయబోతున్నారు అన్నారు. అట్లా కాదు. ఇప్పుడు దొరికిన లాభం అట్లాగే వుంటుంది. ఇప్పుడు ప్రికేరియస్ సోర్సు అనేమాటకూడ తీసుకోలేదు. పెద్ద సోర్సెస్‌గాని, చిన్న సోర్సెస్‌గాని—62 యాక్టుక్రింద ఆయకట్టు బేసిస్ తీసుకోవడంవల్ల చిన్న చిన్న చెరువులు, కుంటలక్రింద వున్న భూములకు చాల పెద్ద కన్సెషను దొరికింది. తెలంగాణాలో నిజాంసాగర్ క్రింద 62 యాక్టుప్రకారం ఎక్కువ పడింది, ఇప్పుడు దానికి లాభం దొరికింది. ఇప్పుడు ఎక్కువ వసూలుచేయమని మేము చెప్పడము లేదు అని మనవిచేసున్నాను.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :— 5 వ తరగతిగా వర్గీకరించిన సోర్సు క్రింద తెలంగాణాలో 25 పర్సెంటు రెమిషను యిచ్చి ఆ డబ్బు అకౌంటులో పెట్టుతున్నారు. ఇట్లా డబ్బు అకౌంటులో పెట్టితే అధికారుల అక్రమాలకు అవకాశం వున్నది కనుక అట్లా కాకుండా తప్పించడానికి ఎందుకు ప్రయత్నించకూడదు ?

శ్రీ వి. బి. రాజు :— ఆ ప్రకారం డబ్బును అకౌంటులో పెట్టడం లేదు. 5 వ తరగతి సోర్సు క్రింద వున్న భూములకు రెమిషను యివ్వడం జరిగింది. ఎంత వసూలు చేయాలో అంతే చేస్తారు. అది గ్రాంట్ అయిపోతుంది. తెలంగాణాలో ప్రికేరియస్ సోర్సెస్ విభాగం కాలేదు. అది జరిగేంతవరకు 62 యాక్టు ప్రకారం వసూలు చేయవలసినది చేసి ఇప్పుడు ఎక్కువ వసూలు చేయవలసి వస్తే ఆ ఎక్కువ భాగాన్ని సస్పెన్సు అకౌంటులో వుంచవలసింది అన్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం) :— ఇక్కడ ప్రికేరియస్ సోర్సస్ క్రింద ఇస్తామన్న కన్సెషన యిచ్చారా ? ఇచ్చివుంటే యీ సంవత్సరం అమలుచేశారా అనేది ప్రశ్న. ఇవ్వలేదని ఇక్కడ సభ్యులు చెబుతున్నారు. వసూలుచేశారని చెబుతున్నారు. వసూలుచేశారా, లేదా ? ప్రికేరియస్ సోర్సస్ క్రింద తక్కువ వసూలుచేయాలని మంత్రిగారు ఆర్డర్స్ పాస్ చేసివుంటే ఈ సంవత్సరం ఎందుకు వసూలు చేశారు ? Why was it collected this year ? That is a straight question. Why has it not been answered straight ? కన్సెషను యివ్వబడింది.

Sri V. B. Raju :—The straight question has been answered in a more straight manner.

శ్రీ టి. నాగిరెడ్డి :— అయినా ఎక్కువగానే వసూలుచేశాము అనికూడ చెప్పాలి మంత్రిగారు.

శ్రీ వి. బి. రాజు :— ఈ ఆర్డరు పోకముందు కొన్నిచోట్ల కొంతమంది వసూలుచేసివుండవచ్చు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :— వసూలు చేసినది రిఫండు యిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— ఎక్కువగా వసూలుచేయబడినది వారి పేర క్రెడిట్‌లో వుంచి ఫ్యూచర్‌లో అడ్జస్టు చేయవలసిందన్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి :— అటువంటివారికి 'మీ దగ్గర ఇంత ఎక్కువ వసూలు చేశాము, మీకు రిఫండు వస్తుంది' అనే విషయం రైతులకు తెలియచేశారా ? తెలియచేయకపోతే తెలియచేసే పద్ధతి ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— ఈ రిఫండు యివన్నీ రైతులకు యిబ్బందికరమైన విషయాలు. ప్రభుత్వం కిమ్మిలద్వారా వసూలుచేస్తారు కాబట్టి, ఒకేసారి వసూలు చేయరు కనుక, ఇలాగా అన్ని కిస్తులూ వసూలుచేయలేదు కనుక ఎక్కువ వసూలు చేసి వుండరనే అభిప్రాయం వున్నది.

ఒకవేళ ఎక్కువ వసూలయితే తప్పకుండా వారికి క్రెడిట్ ఇచ్చి భవిష్యత్తులో వచ్చే ఫసలీకి adjust చేయబడుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అని ఆర్డర్సు ఇష్యూ చేసారా?

శ్రీ వి. బి. రాజు :— ఆర్డర్లు ఇవ్వకపోయినా మరల issue చేస్తాము ప్రభుత్వం డబ్బు మింగడం అనేది ఉండదు.

శ్రీ పి. వెంకటరెడ్డి (కనిగిరి) :—ఆంధ్ర ఏరియాకు సంబంధించి classification of sources విషయంలో చాలా ఇబ్బందిగా ఉంది, మా తాలూకాలో ఒక source 12 సంవత్సరాలుగా నిండలేదు, క్లాసు 4 క్రింద నమోదు అయినది. ఒక నెల కూడా నీళ్లులేవు. ఇటువంటివాటి విషయంలోనైనా ఆలోచించాలి కదా.

శ్రీ వి. బి. రాజు :— దానికి సమాధానం చెప్పాను. భవిష్యత్తులో పునఃపరిశీలన చేద్దామని చెప్పాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— అనిశ్చిత జలాధారాల క్రింద వచ్చేవి పరిశీలించేటప్పుడు శాసనసభ్యులను కూర్చోబెట్టి సరియైన పద్ధతిలో పరిశీలన జరగడానికి అవకాశం ఇస్తారా?

శ్రీ వి. బి. రాజు :— ఆయా జిల్లాలలో అధికారులు చేసిన తరువాత శాసన సభ్యులు ఆ లిస్టులో లోపాలుంటే చెప్పవచ్చును. వారే initiative తీసుకొని అడుగవచ్చును. One Government is prepared to have consultations with hon. Members.

ALLOTMENT OF LANDS IN HYDERABAD CORPORATION

2598—

*5350 (C) Q.—Smt. J. Eswari Bai (Yellareddi) and Sarvasri N. Raghava Reddy, B. V. Ramanayya (Allavaram), C. Janga Reddy (Parkal) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether any orders were issued modifying the previous Government orders mentioned in the statement of Demands of the Revenue Minister for 1967-68 concerning the allotment of lands beside rivers, rivulets, nalas and canals to landless harijans, and allotment of Government lands within the Hyderabad Municipal limits only to the Housing Board of the Municipal Corporation and not to any private party ; and

(b) if the answer to (a) is in the negative, why the Collector of Hyderabad is not taking any action on those who have wrongfully and illegally occupied Government land of 39 acres within the Survey No. 45 Zamistanpur village, Sithaphalmandi, Secunderabad, and illegally selling the same and making lakhs of rupees profit ?

Sri V. B. Raju :—(a) No, Sir.

(b) The Collector, Hyderabad has already initiated action to evict the encrochers on S. No. 45, Tank Bed land of Zamistanpur village, which is under the control of the Public Works Department. As regards the sale of the Land in S. No. 45 it is reported that no such instances have come to light.

శ్రీ సి. జంగారెడ్డి :— సిటీకి ఇంత దూరంలో ఉన్న భూములను assign చేయవద్దని ఏమైనా ఆర్డర్సు ఇచ్చారా? సిటీ లిమిట్స్‌కు ఇన్ని మైళ్ళ లోపల పేదలకు పంచకూడదని ఏమైనా ఆర్డర్సు ఇచ్చారా?

శ్రీ వి. బి. రాజు :— ఇదివరకే ఆర్డర్సు ఉన్నాయి— 10 మైళ్ళ లోపల చేయవద్దు అని.

శ్రీ సి. జంగారెడ్డి :— ఎక్కడ నుంచి 10 మైళ్లు ?

శ్రీ వి. బి. రాజు :— సిటీ నుంచి. అంతకంటె ఇప్పుడేమీ చెప్పలేను. వివరం కనుక్కుంటాను.

శ్రీ సి. జంగారెడ్డి :— సిటీనుంచి పదిమైళ్లు అంటే ఎట్లా? Villages ఏవో notify చేస్తే బాగుంటుంది.

శ్రీ వి. బి. రాజు :— ఇప్పుడున్న ప్రభుత్వం ఆర్డర్సు పరిశీలించి లోపం ఉంటే సవరించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ సి. జంగారెడ్డి :— అక్కడ పేదలు గుడిసెలు వేసుకోడానికైనా అవకాశం కల్పిస్తారా?

శ్రీ వి. బి. రాజు:— అందులో నిషేధం ఉంటే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని చేస్తుంది, భవనాలకు Housing Board కు అవసరమయితే చేయకుండా ఉండడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నదులు, వాగుల వెంబడి ఉన్న భూములను కూడా బంచెరాయిలతోబాటు assign చేస్తారా అని నేను అడిగాను. రెండింటిని mix చేసారు.

మిస్టర్ స్పీకర్ :—మీరు అడిగే ప్రశ్న ఏదో ఇప్పుడు అడగండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నదుల వెంబడి వాగుల వెంబడి ఉన్న భూములకు ఇంతవరకు పట్టాలు ఇచ్చారా ? అందుకు జీ. వో. ఏమైనా ఇచ్చారా ?

శ్రీ వి. బి. రాజు :—రెండు ప్రశ్నలకు no sir, అని చెప్పాను. ప్రొహిబిటరీలిస్టులో ఉన్న భూములను assign చేయడానికి లేదు. Concerning the allotments besides rivers, rivulets, nallas and canals, if they are in the prohibitory list they will not be assigned.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఉన్న ఆర్డర్లు సవరించారా ?

శ్రీ వి. బి. రాజు :—లేదు.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—హైదరాబాదునకు 10 మైళ్లలోపల ఉన్న భూములను గజం రూపాయికి కొని 50,60 రూపాయలకు అమ్ముతున్నారు. వారిని తొలగించి పేదవారికి ఇస్తారా ? పట్నంలో ఎక్కడ వేసుకున్నా గుడిసెలు లాగి వేస్తున్నారు. అక్కడక్కడ ప్రభుత్వం కొన్ని ఎకరాలు సేకరించి పేదవారు నివసించడానికిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—పేదవారి గుడిసెల విషయంలో రివెన్యూ డిపార్టుమెంటు కార్యక్రమం ఏమిటంటే సిటీలోపల గవర్నమెంటు భూములు ఉంటే అక్కడ గుడిసెలు ఉండి అనారోగ్య పరిస్థితి ఉంటే వారిని అక్కడ నుంచి తీయవలసి వస్తే పట్టణ సరిహద్దులలో ఉన్న ప్రభుత్వ భూములలో రోడ్లు వేసి alignment చేసి పేదవారికి 100 గజాలు చొప్పున స్థలం ఇవ్వడం జరుగుతోంది. ఇంతవరకు ఆవిధంగా రెండు కాలనీలు ఏర్పడ్డాయి —యూసఫ్ గూడాలోను ఫలక్ నుమా ఏరియాలోను.

ఒక గౌరవ సభ్యుడు :—బంజరు భూములను ఇచ్చినట్లుగా చే నదులు, వాగుల వెంబడి ఉన్న భూములకు పట్టాలు ఇస్తున్నారా? అక్కడ పేద రైతులు చేసుకుంటూంటే తగాదాలు వస్తున్నాయి.

Sri V. B. Raju: "Whether any orders were issued modifying the previous orders of Government?" అనేది ప్రశ్న. ఆర్డర్లు modify చేయాలి. నదుల ప్రక్కన రోడ్ల ప్రక్కన భూములు ఉంటే ప్రొహిబిటరీ లిస్టులో లేకపోతే assign చేస్తారు.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు :-ఏటి పొరంబోకులను వంక పోరంబోకులను రైతులు,కూలీలు సాగుచేసి ఎందుకుపనికిరాని సారవంతమైనభూములుగా తయారు చేసారు. ప్రొహిబిషన్ లేకపోతే పట్టాలు ఇస్తాము అంటున్నారు. జిల్లాలలో వారిని evict చేయడం జరుగుతోంది కాబట్టి ప్రొహిబిషన్ ఉన్నప్పటికి, వంకను ఏటికి ఇబ్బంది లేకుండా, సాగుచేసుకోడానికి అవకాశం ఇస్తారా? అటువంటి ఉత్తరువులు జారీచేస్తారా?

శ్రీ వి. బి రాజు :—అది blanket order గా రాదు. ప్రతి కేసు ను విడివిడిగా ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ డి. సత్యనారాయణ :—చార్ మినార్ నుంచి 15 మైళ్ళ వరకు వస్తుంది. 1961 జూన్ లో ఆర్డర్ పాస్ చేశారు, తదుపరి బీదవారికి assigniment చేయ లేదు, ఎవరో రాజకీయ బాధితులని మరొక పేరుతో assign చేశారు, ఇలాంటివి తొలగిస్తారా? లేక అలాగా ఉంచుతారా?

శ్రీ వి. బి. రాజు :—పేదవారికి house sites ఇవ్వడం విషయమై ప్రభుత్వం తప్పకుండా sympithatic గా ఆలోచిస్తుంది, అటువంటి అవకాశం కలిగిస్తాంది. 10 మైళ్లలోపల ప్రభుత్వస్థలాలు ఉంటే గుడిసెలు తీసివేసి 100 గజాలు plots ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ డి. సత్యనారాయణ :—రాజకీయ బాధితులకు assignment చేసారు, అటువంటి illegal assignments రద్దుచేస్తారా, ఖాయంచేస్తారా?

శ్రీ వి. బి. రాజు :—అటువంటి కేసులు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నవి, [illegible] వాటినిరద్దుచేయడానికి కలెక్టరుగారినుంచి [illegible] assignment జరిగిపోయింది; investment

పెట్టుకున్నాము; ఇప్పుడుతొలగిస్తే ఎట్లా అనివారు అంటారు, ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ కె. మునుస్వామి(సత్యవేడు) :—పేదవారిని town లో ఉంచకుండా దూరంగా స్థలాలు ఇచ్చి తరుము తామని మంత్రిగారు అంటున్నారు. పేదవారిలో హరిజనులే ఎక్కువగా ఉంటారు. వారు ఇదివరకే సంఘానికి దూరమై ఉన్నారు. ఇప్పుడు town కు కూడా దూరంచేసే బదులు town లోనే caste Hindus ప్రక్కనే వారికి స్థలాలు ఇస్తే ఒకరినొకరు కలుసుకోడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ వి. బి. రాజు :—దూరానికి పంపాలనికాదు, ఏదైనా గవర్నమెంటు స్థలంలో ఏదైనా ఆఫీసుకాని మరొకటి కాని కట్టవలసివస్తే అక్కడ గుడిసెలు వేసుకొనిఉంటే వారినిబజారులోనికి పొమ్మనకుండా మరొకచోట ఏర్పాటు చేస్తారు. ఆక్కడ వేరే ఇండ్లకు అవసరం లేదనుకుంటే అక్కడనే ఏర్పాటు చేస్తారు. గుడిసెలకు ఇవ్వడానికి అవకాశం ఉంటే తప్పకుండా ఆలోచిస్తారు

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—నదులు, వాగులు, నాలాలు కాల్వల ప్రక్కనున్న భూములు తెలంగాణాలో వున్నాయి. వాటిని ప్రొహిబిటరీ లిస్టులో చేర్చారు. ఆ భూములను వ్యవసాయం చేసినట్లయితే సాగుకు నష్టం వుండదు అని యీ మధ్య గ్రామాలు తిరిగి మాట్లాడిన సందర్భంలో తెలిసినది. అటువంటి భూముల సేద్యానికి ప్రభుత్వం అనుమతించడానికి ప్రభుత్వం ఆలోచిస్తారా ?

Sri V. B. Raju :—Certainly, Sir, the suggestion will be considered.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—హరిజనులకు ఊరి బయట ఇండ్ల స్థలాలు యిచ్చేకంటే హైదరాబాదు ఊరు మధ్యలోనే చాలా గవర్నమెంటు స్థలాలున్నాయి. అటువంటి స్థలాలు ఇస్తే వారికి ఫ్యాక్టరీలకు పోవడానికి దగ్గరగా ఉంటుంది కాబట్టి ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు మనవి చేశాను. అటువంటి స్థలాలు వుంటే హరిజనులకు బీదవారికి యివ్వడానికి ఆలోచించవచ్చును.

### A. C. B. ENQUIRY AGAINST EMPLOYEES OF B. C. G

2599—

*2815 Q· - Sri K. Govinda Rao :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether any investigation has been conducted by the Anti-Corruption Bureau against certain officers last year (1966-67) in the B. C. G section of the Directorate of Public Health on a complaint that hundreds of 'Prestige Cookers' valuing Rs. 45 each have been converted into 'Pressure Sterilisers' on a false price of Rs. 450 each with the connivance of the dealers therby making huge profit ; and

(b) what were the findings of the Anti-Corruption Bureau and whether any action has been taken on these officers held responsible for this malpractice ?

The Minister for Health and Medical (Sri P. V. Narasimha Rao) :— (a) It has been brought to the notice of the Government that during the year 1960 some School Health Clinics were supplied with Pressure Cookers instead of Pressure Sterilizers.

(b) The matter is still under investigation of the Anti Corruption Bureau

This question was answered already, Sir. The report from the A. C. B. is still awaited. There is nothing further I could add to what all I have answered last time.

శ్రీ కె. గోవిందరావు :— ఈ లోపుగా అసలు యెవరిదగ్గర కొన్నారు, యెంతకు కొన్నారు? It is a question of fact. అది తెలిస్తే తరువాత ఇన్వెస్టిగేటు చేయవచ్చు. చెబుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ప్రెషరు కుక్కర్సు చాలా తక్కువ ధరవి. ప్రెషరు స్టెరిలైజర్సు చాలా యెక్కువ ధరవి. ఎ. సి. బి. వారి పరిశీలనలో వుంది. దాని పర్టిక్యులర్సు చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. చాలా తొందరగా పంపించవలసినదని ఎ. సి. బి. కి వ్రాశాము. At the moment, there is nothing further I can say.

Mr. Speaker ;—Please see that the matter is expedited.

Sri P. V. Narasimha Rao ;—Yes, Sir. We have reminded also.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఎన్ని సంవత్సరాలయినా పరిశీలనలో వుంచడం అలవాటు. యాంటి కరప్షను శాఖ యేమి పని చేసినదో అర్థం కావడం లేదు. తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

Sri P. V. Narasimha Rao :—There is only a limit to which we can put pressure on the A.C.B. or Vigilence Commissioner. Hon. Members are aware that they take their own time. We go on writing D.O. letters but beyond that I do not think we can do any thing. In this case also we have again reminded the A.C.B.

Mr. Speaker :—The complaint of the hon. Members is that this enquiry is going on for years together. I do not know whether such a thing will be tolerated. That is the complaint.

శ్రీ ఎ. మాధవరావు :— ఆలస్యము జరిగే సరికి వారు డిఫెన్సు కుకప్ చేసుకోవడానికి వీలుంటుందని గవర్నమెంటుకు తెలుసునా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— నాకు తెలుసును. అందుకనే తొందరగా చేయవలసినదని చెబుతున్నాము.

శ్రీ కె. గోవిందరావు :— 45 రూపాయలు ప్రెస్టిజ్ కుక్కరయితే 450 రూపాయలకు ప్రెషరు స్టెరిలైజర్సు అని యెంతో లాభం సంపాదించారు. దీని మీద విచారణకు యిన్ని సంవత్సరాలు తీసుకుంటే యెలాగండి ? రిజనబులు టైములో పూర్తి కావాలి. At least will the Government take it now seriously ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఎంత టైము తీసుకుంటారని యీ సారి [illegible]

### AMOUNTS DRAWN BY THE PRINCIPAL VENKATESWARA MEDICAL COLLEGE

2600—

*5563 Q.—Sri T. C. Rajan (Palamaner) :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that the Principal of Sri Venkateswara Medical College, Tirupathi has drawn Rs. 1.2 lakhs in the last week of March, 1963 and delivered the same in September, 1963 ;

(b) is it not against financial rules in which it is clearly stated that no money should be drawn unless it is immediately required ; and

(c) what action did the Government take in this regard ?

Sri P. V. Narasimha Rao :—(a) It is a fact that there was delay in the final disbursement of an amount of Rs. 1.24 laks drawn in the last week of March, 1963. The amount has not been drawn as cash but as a draft. This amount was meant to be paid to the various firms who had supplied equipment to the Medical College. As the Principal Sri Venkateswara Medical College, Tirupathi found that several of the supplies affected were defective, he withheld some of the payments till the defects were rectified by the firms.

(b) This procedure is technically not within the financial rules but the delay is otherwise justifiable.

(c) The explanation of the Principal Sri Venkateswara Medical College Tirupathi has been called for and the Principal has been instructed that such irregularities should not recur in future.

శ్రీ టి. సి. రాజన్ :—ఆ ప్రిన్సిపాలు పేరు చెబుతారా ?

శ్రీ పి. వి. నరసింగరావు :—పేరు యిక్కడ లేదు.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—చెక్కు డ్రా చేయలేదు. డ్రాఫ్టు అన్నారు. ఎప్పుడు యెన్కాష్ చేశారు ? ఎంతకాలం అలే పెట్టుకున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఎన్కాష్ చేసిన తరువాత వారికి పేమెంటు చేయవలసి ఉండినది. ఈ లోపల చేసినటువంటి సప్లయిలలో కొన్ని పొరపాట్లున్నాయని డిస్కవరు చేశారు. అది రెక్టిఫై చేయటానికి యీ పేమెంటు చేయలేదు. తరువాత చేయడం జరిగింది. అందుకని ఆలస్యము అయినది. కొంత యిరెగ్యులరు అయినప్పటికి పే కనుక చేసినట్లయితే డిఫెక్టివు సప్లయిస్ అట్లానే ఉండిపోయేవి. The delay is justifiable but technically speaking it does not come within the financial rules. That is the position.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—మంత్రిగారు 1.24 లక్షల చెక్కు డ్రా చేసినారు. క్యాషు కాదని తెలవిచ్చారు. అయితే ఆ క్యాషు వారి దగ్గర అంతకాలం ఉండడానికి ప్రభుత్వం అనుమతి వుందా? పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు వందరూపాయిలు పే చేయడం ఆలస్యం అయితే సెస్పెండు చేయడం పినలైజు చేయడం చేస్తారు కదా యింత పెద్ద మొత్తం విషయంలో ఆ ప్రిన్సిపాలు మీద యేమి యాక్షను తీసుకున్నారు ?

Sri P. V. Narasimha Rao :—Sir, there seems to be some misunderstanding. ఆయన తన పర్సనలు అకౌంటులో యేమీ తీసుకోలేదు. కాలేజి అక్కౌంటులోనే ఉంది. కాని పే చేయలేదు. He drew the amount, put it in the college account but did not pay in that financial year because of the defects that were discovered in the supplies.

Sri D. Venkatesam :—What is the explanation ?

Sri P. V. Narasimha Rao :—He with-held the payment when defects were discovered in supplies. Or, if he had made payment in a hurry the defective supplies would have continued and it would have become impossible to correct them.

Sri C. V. K. Rao :—When it is encashed. what is the meaning of encashing ? Has he kept it in the safe of the College or elsewhere ? Where was the money ?

శ్రీ పి. వి. నరసింహారావు :—గవర్నమెంటు నుంచి డ్రాఫ్టు తీసుకున్నారు- because he wanted to make payment before the financial year was out. That is generally done so that the money may not lapse. He took the draft but he did not make full payment before 31st March because of these difficulties.

GRANT TO GOVERNMENT AYURVEDIC COLLEGE

2601—

*5857 Q.—Sri K. Ramanandham (Mudinepally) :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that the Government have sanctioned an amount of twenty lakh rupees for the development of Government Ayurvedic College during the Third Five-Year Plan ;

(b) if so, whether new buildings have been constructed with that amount ;

(c) if not, the reasons therefore ;

(d) whether it has been brought to the notice of the Government that the entire amount lapsed on account of the negligence on the part of the Principal ; and

(e) if so, the action taken thereon ?

Sri P. V. Narasimha Rao :—(a) The answer is in the negative.

(b) Does not arise.

(c) During the years 1961-62 and 1965-66 a token provision of Rs. 50,000 and Rs. 20,000 respectively was made in the plan budget, but subsequently that token amount was not utilised by the Government due to non-availability of suitable building or land for purchase.

(d) Yes, Sir. A complaint was made to the Government but the lapse was not due to negligence of the Principal, Government Ayurvedic College, Hyderabad.

(e) Does not arise.

శ్రీ కె. రామనాథం :—ప్రిన్సిపాలు పేరు చెబుతారా? ఇప్పుడు కూడా ఆయనే ఉన్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—అవునండి. దివాకరంగారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—ఆరిగ్యులారిటీసు విషయం అట్లా ఉండగా అక్కడ నుంచి సాలార్జంగు మ్యూజియం బిల్డింగు ఖాళీ చేస్తే యిస్తామన్నారు ఆ విషయం ఏమైనది?

శ్రీ పి. వి. నరసింహారావు :—అది యివ్వలేదు. ఏ జి వారికి యిచ్చారు. ప్రయత్నం చేశాము. కాని ఏ జి. వారు దానిని తీసుకున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంతకు ముందు ప్రామిసుచేసి కమిటీ అయి మార్పు చేస్తే యిది గవర్నమెంటు వ్యవహారమా లేక బజారులోని వ్యవహారమా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఏమిటి కమిట్మెంటు? రికార్డులో విశ్వనాథంగారికి ముఖ్యమంత్రిగారు చెప్పారని విశ్వనాథంగారి లేఖను ఆధారం చేసుకుని ప్రయత్నం చేశాము. అంతా ఒకటే చోటు కావాలని అకామడేషను కంట్రోలరు రికమెండుచేసి ముఖ్యమంత్రిగారికి పంపారు కాబట్టి ఏ. జి. వారికి యివ్వడం జరిగింది.

ఒక గౌరవ సభ్యుడు :—అధ్యక్షా, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ వారు ఆయుర్వేద కళాశాల వున్న బిల్డింగ్ నివాసయోగ్యముగా లేదని, కూలిపోయే అవకాశము వున్నదని రిపోర్టు యిచ్చారా? దాని మీద ప్రభుత్వము ఏమిచర్య తీసుకొంటుంది?

శ్రీ పి. వి. నరసింహారావు :—రేపో, ఎల్లుండో కూలి పోవడానికి అవకాశము వున్నదని రిపోర్టు ఇవ్వలేదు. కాని మొత్తానికి చాల పాత బిల్డింగు అని చెప్పారు. మార్చవలసిన అవసరము వున్నది కాలేజీకి బిల్డింగు వేరేచోట వెంటనే దొరకడమంటే అంత సులభమైన విషయము కాదు. ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, Principal qualifications ఏమి? వారు retire అవుతూవుంటే extention ఇవ్వడానికి కారణమేమి?

Sri P. V. Narasimha Rao :—He is qualified, Sir and because we have written to the Public Service Commission to select another principal, that is going to take some time. That is why the present prinicipal is being continued.

Sri C. Janga Reddy —What is his qualification?

Sri P. V. Narasimha Rao :—This question relates to the building of the ayurvedic college. In this, if a supplementary is put as to the qualification of the principal, I do not think it is possible for me to answer.

Mr. Speaker—The mistake is yours, Mr. Narasimha Rao. you should have said "I want notice".

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, బడ్జెటులో కొంత మొత్తమును చూపించామని, దానిని ఉపయోగించుకొనలేక పోయాము అని మంత్రిగారు అన్నారు. పాత సాలార్ జంగ్ మ్యూజియము బిల్డింగ్సును A. G. Office వారు occupy చేశారు అన్నారు. మన ప్రయత్నాలు విఫలమయిన వన్నమాట. దీనిని బట్టి ఆయుర్వేదము మీద మన ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ వున్నట్లు భావించ వచ్చునా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—భావించ రాదు.

## SEPARATION OF HARIJAN WELFARE FROM SOCIAL WELFARE DEPARTMENT

2602—

* 5306 Q.—Sri V. Kurmayya [ Put by Sri S. Vemayya ] :— Will the hon. Minister for Social Welfare be pleased to state :

Whether the Government will consider the question of separating Harijan Welfare Department from Social Welfare as it was existing in the composite Madras State ?

The Minister for Social Welfare(Sri A.Ramaswamy):—No, Sir.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, Social Welfare Department నుంచి Hariajan Welfare Department ని వేరే పెడితే బాగుంటుంది ఈ సలహాను లెక్కలలోకి తీసుకుంటారా ?

Sri A. Ramaswamy :—It may also be submitted that the Administrative Reforms Committee recommended to reduce the number of existing departments. In the above circumstances, it may not be desirable to create separate Harijan Welfare Departmeat from Social Welfare Department.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, Separate Harijan Welfare Department వుంటే effective గా పని చేయడానికి దోహదమిస్తుంది. ఈ సమస్య ఇంతకు ముందు చాల సార్లు వచ్చినది మంత్రిగారు పునరాలోచన చేస్తారా ?

శ్రీ ఎ. రామస్వామి :—ఇప్పుడు మాత్రము ఏమీ కొరత జరగడములేదు. ఇంకా effective గా చేయవలసిన అవసరము వచ్చినప్పుడు గౌరవ సభ్యులు, మేము ఆలోచించుకోవచ్చు.

శ్రీ వి. సి. కేశవరావు :—అధ్యక్షా, Tribal Welfare, Harijan Welfare, Women Welfare Social Welfare, Department లో కలిసి వుండేవి. Tribal Welfare, Women Welfare వేరు అయినవి. వీటన్నింటిని కలిపి ఉంచితే Social Welfare Department అంటారు. ఆ విధంగా వుంచుతారా ? లేక seperate గా Harijan Welfare Department ను ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. రామస్వామి :—రెండు డిపార్టుమెంట్సును వేరు చేశారు అంటున్నారు. Harijan Welfare వుంది. ఒక్కటే డిపార్టుమెంటు చేయాలను కొన్నప్పుడు seperate departments ని ఏట్లాచేసి తెచ్చి పెట్టుకొంటాము !

Mr. Speaker : —Answers for all the other questions will be laid on the Table of the House except, Nos. 2611, 2612, 2606, 2607, 2608, 2618, 2620, 2624, 2605, and 2613.

HOUSE SITES TO HARIJANS

2611—

* 6053 Q.—Sri S. Vemayya :—Will the hon. Minister for Social Welfare be pleased be state:

At Bottapalem, a fire accident occured on 5-5-68 at 10.30 a.m. 28 houses were gutted. The estimated loss of property is reported to be Rs. 11,000. There was no loss to human life or cattle. Monetary help to a tune of Rs. 1,100 was granted. The cause of the accident is reported to be accidental.

At Venkatachalampalli a fire accident occured on 6-6-68. The lstimated loss of property is reported to be Rs. 4,000. There was no eoss of human life or cattle. The cause of the accident is reported to be accidental. Relief to a tune of Rs. 850 was granted at the rate of Rs. 50 each.

ఇంకా ఇంతకంటే అంటే ఇదివరకు 30 రు.లు వుండేది. ఇప్పుడు 50 రు.లకు పెంచాము. ఇంతకంటె ఎక్కువ సహాయం చేయించడానికి, వేరే ఫండు నుంచి యిప్పించడానికి ఇవన్నీ పరిశీలన చేసి ఎక్కడ నుంచైనా డబ్బు దొరికితే తప్పకుండా అందరితోపాటు ఇక్కడ కూడ సహాయం చేయడానికి తయారుగా వే వున్నది ప్రభుత్వం. కలెక్టరు దగ్గరున్న అధికారం తహశీల్దారుకు యివ్వాలంటే అందువల్ల డిలే లేదనుకుంటాను. ఒకవేళ ఆలస్యం జరుగుతూ వున్నట్లయితే తప్పకుండా పరిశీలన చేయిస్తాను ఆలస్యం లేకుండా ఎమర్జన్సీ బేసిస్ మీదనే యీ రిలీఫ్ యివ్వబడుతున్నది.

*re :* PREVENTING HARIJANS FORM CULTIVATING ANADHEENAM LANDS IN JADADEVI VILLAGE, UDAYAGIRI TELUK BY LOCAL RYOTS.

(శ్రీ) పి. వెంకటరెడ్డి : —అధక్షా, నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకాలో జడదేవుని గ్రామంలో సుమారు 70 కుటుంబాల హరిజనులు సాగు చేసుకోడానికి భూములకోసం 1962 లో తహశీల్దారుకు, కలెక్టరుకు అర్జీలు పెట్టుకున్నారు. 62 లో అప్పటి జాయింటు కలెక్టరు ఆ ఊరును దర్శించి అప్పుడు గ్రేజింగు పోరంబోకుగా వుండే సర్వే నం. 241 లో 70 ఎకరాల విస్తీర్ణం వేరే గ్రేజింగు పోరంబోకు 300 ఎకరాలు వున్నది కాబట్టి సాగుకు లాయికీ అయిన భూమి అనీ, దానికి అనుకొని పట్టా భూములు వున్నాయనీ దానిని గ్రేజింగు పోరంబోకు నుంచి ఎసెస్డ్ వేస్ట్‌గా మార్చి పట్టాలు యివ్వడానికి ఉత్తరువులు యిచ్చారు. దానిమీద టెంపొరరీ పర్మిషను యివ్వడానికి తహశీల్దారుకు ఆర్డరు వేశారు. 1963 లో ఒక

సంవత్సరానికి టెంపొరరీ పర్మిషను తహశీల్దారుగారిచ్చారు. వారు సాగు చేసుకున్నారు. 63 నుంచి 66 వరకు 4 సంవత్సరాలు సాగు చేశారు. బాగా పండింది. ఆ గ్రామంలో రైతుల నుంచి ఎటువంటి ఆక్షేపణ లేదు. 67 లో పర్మిషనుకోసం మళ్లా దరఖాస్తు పెట్టుకున్నారు. 67 జులైలో పర్మిషను యిచ్చారు. కాని 67 జనరల్ ఎన్నికలలో హరిజనులు రైతులు పోయిన దారిన కాకుండా కాంగ్రెసుకు ఓటు చేశారని కక్షకట్టారు; ఆ రైతులు సోషల్ బాయికాట్ చేశారు. గ్రామంలో చాకలి మంగలి, కంసాలి ఇటువంటి వృత్తుల వారికి అవకాశం లేకుండా, కూలిపనులకు కూడ అవకాశం లేకుండా చేయడం వల్ల వారు ఇతర గ్రామాల మీద ఆధారపడి బ్రతక వలసిన దుస్థితి వచ్చింది విజ్ఞాపన చేసుకోవలసివస్తోంది. కలెక్టరు జులైలో పర్మిషను యిస్తే అవతలివారు వెళ్ళి ఆగస్టులో స్టే ఆర్డరు తెచ్చుకున్నారు. ఈ నెల పర్యంతం సాగు చేసుకుని పైర్లు వేసుకోడానికి లేకపోవడంవల్ల యీ దుస్థితి కలిగింది. మరుసటి నెలలో హరిజనుల తరఫున స్టే వెకేట్ చేశారు. మళ్ళా రైతుల తరఫున రెవిన్యూ బోర్డునుంచి అక్టోబరులో స్టే వచ్చింది. మళ్ళా రెవిన్యూ బోర్డు డిసెంబరులో వెకేట్ చేసింది. ఇవన్నీ జరిగినతరువాత గవర్నమెంటు పేదలకు రక్షణ కల్పించవలసిన పరిస్థితులలో ఫిబ్రవరిలో మళ్ళా స్టే చేసింది. మార్చిలో నే కలెక్టరు హరిజనులదే న్యాయమని రిపోర్టుకూడ పంపించినట్లుగా తెలిసింది. ఇప్పటికీ కూడ స్టే ఆర్డరు వెకేట్ చేయకుండా వుండడం దుర్భరమైన విషయం. ప్రభుత్వం మీద ఒత్తిడి వుంటే, ప్రభుత్వానికి మొహమాటాలు వుంటే కలెక్టరుకే పంపించి, పర్సనల్‌గా విచారణజరిపి యిష్టం వచ్చినట్లు న్యాయంగా చేయమని ప్రభుత్వం పంపితే చాలు. న్యాయం ఎట్లా ఉందో ఆ విధంగా కలెక్టరు గారు పరిష్కారం చేస్తారు. లేదా, సత్వరంగా మీరే వెంటనే స్టే ఆర్డర్లు vacate చేసి హరిజనులకు పర్మిషన్ ఇస్తూ కలెక్టరుకు ఉత్తరువులు ఇచ్చి హరిజనులను రక్షించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— హరిజనులకు భూములు ఇవ్వాలనునేది ప్రధానమైన పాలసీగా గవర్నమెంటు అంటున్నారు. అది మంచిదే, అందరూ ఒప్పుకున్నదే. ఆ పాలసీని సర్వేసర్వత్రా పెద్ద చిన్న అనే విచక్షణ లేకుండా గ్రూపు తత్వం లేకుండా అమలు చేస్తే మంచి పేరు రావడానికి అవకాశం ఉంటుంది. క్రింది లెవెలులోని అధికారుల విచారణ మీద ఆధారపడుతున్నారు మంచిదే. క్రింది నుంచి పై వరకు స్టే ఆర్డర్లు ఇచ్చుకుంటూపోతే ప్రయోజనం ఏమిటి? తహసిల్దారు ఆర్డరుపై ఆర్. డి. వో. ఆపైన కలెక్టరు, ఆపైన బోర్డు తరువాత మంత్రిగారు ఇట్లా స్టే ఆర్డర్లు ఇచ్చుకుంటూ పోతే హరిజనులకు ఏమి ప్రయోజనం? స్టే ఆర్డర్లు కూడా ఒక ప్లాను ప్రకారం ఇచ్చుకుంటూ పోతున్నారు. అనుకోవాలి. కలెక్టరు రిపోర్టు అంటున్నారు. ఇష్టంలేని చోట మరొకటి చెబుతున్నారు. కలెక్టర్లలో కూడా 'ఎ' క్లాసు, 'బి' క్లాసు ఉన్నారేమో తెలియదు, ఏ మాత్రం అయినా న్యాయంగా ధర్మంగా అమలు చేయాలని కోరుతున్నాను.

1e. Preventing harijans from cultivating Anadheenam lands in Jaladevi, Udayagiri taluk by the local ryots

శ్రీ ఎస్. వేమయ్య :-మహానందగారు చెప్పినట్లు స్టే ఆర్డర్లు ఇచ్చుకుంటూ పోతే ఒక వంక పెర్మ ప్రణాళికతో ఒక పెర్మ ప్రణాళికతో అవుతుంది క్రింద ఏమైనా ఉందో లేదో అనేది చూడకుండా మున్సిఫ్ కోర్టు స్టే ఆర్డర్లు ఇస్తూంటారు. ఏమైనా చూచి ఇవ్వడం మంచిది. తీర్పు వచ్చిన భూముల విషయంలో communal purposes కు కావాలని కొంతమంది పేదవారికి సాగుచేసుకోడానికి ఇవ్వాలని కొంతమంది చెబుతున్నట్లు ఉంది కలెక్టరు హరిజనులకు సాగుచేసుకోడానికి ఇచ్చినప్పటికి కొంతమంది ఆటంక పరచినట్లు తెలుస్తోంది. కలెక్టరు గారిని తక్షణమే ఇన్క్వయిరీ చేసి ఆ భూములు సాగుకు ఇవ్వవచ్చునా అనేది ప్రాక్టికల్ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఆలోచించ వచ్చును. ప్రక్కనే 100 ఎకరాల వరకు D C D. భూములు ఉన్నట్లు తెలుస్తున్నది. వాటిని ఇతర caste Hindus ఆక్రమణ చేసుకున్నట్లు తెలుస్తున్నది, వారిని ఆక్రమణ నుంచి తొలగించి dipressed class members కు assign చేయడానికి చర్య తీసుకోవాలి. అక్కడ ఎరువులు తోలుకున్న పొలాల్లో కూడా ఆపివేసినట్లు తెలుస్తోంది. అక్కడ సామరస్యంగా పరిష్కారంచేసి ఇటువంటివి జరుగకుండా చూడాలని కోరుతున్నాను

శ్రీ వి. సి. కేశవరావు :—1963 నుంచి 1967 వరకు హరిజనులు నిరభ్యంతరంగా ఈ భూమిని సాగు చేసుకుంటున్నారు. కలెక్టరు గారినుంచికాని చిన్న అఫీషియల్సు నుంచి కాని బోర్డువారికి objectionable భూమి, చేసుకో కూడదని రిపోర్టులు లేవు, ఈ భూమిని అనాధీనంగా చేసారు. అటువంటప్పుడు మంత్రిగారు ఎవరో పెద్దలు, భాగ్యవంతులైన రైతులు కాని ఇక్కడ ఉన్న శాసనసభ్యులుకాని చెప్పారనే ఉద్దేశంతో ఆ భూములు సాగు చేయడానికి వీలు లేదని స్టే ఆర్డర్లు ఇచ్చారు. అయిదు సంవత్సరాలుగా కొన్ని వేల రూపాయిలు ఆ భూమ లమీద వెచ్చించి సాగులోనికి తెచ్చారు, అందులో మట్టి కుప్పలు తోలి సాగుచేసుకోడానికి తయారుగా ఉన్నప్పుడు స్టే ఇచ్చి ఆ విధంగా ఆటంకపరిచారు. బోర్డు స్టే vacate చేసినది. ఆ భూమికి ప్రక్కనే ఉన్న భూములను రైతులకు పట్టాలు ఇచ్చారు. ఆ భూమి చుట్టుప్రక్కల నాలుగైదు వందల ఎకరాల భూమి ఉంది, పశువులకు ఇతర సౌకర్యాలకు రైతులకు కావలసిన భూమి ఉంది. ఈ భూమిపై ఎలాంటి ఆటంకంలేదు కనుక రివెన్యూ మంత్రిగారు దానిని ఆలోచించి ఈ సీజన్‌లోనే శాంక్షన్ చేస్తారని ఆశిస్తున్నాను. నెల్లూరు జిల్లాలోని కాంగ్రెసు శాసనసభ్యులందరు ఈ భూమికి ఆటంకం లేదని చెప్పారు కనుక మంత్రిగారు ఆలోచించి హరిజనులకు ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ ధనెంకుల నరసింహం (ఉదయగిరి) :—అధ్యక్షా, హరిజనులకు భూములను ఇచ్చే సమస్య గురించి కొంతమంది సభ్యులు ప్రసంగించారు ఇక్కడ మనం అనుకునే భూమి అనాదిగా కంచెగా ఉండే భూమియా, బంచెరాయి, అనాధీనం భూమియా అనేది పరిశీలించాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మంత్రిగారు one hour discussion కోరితే ఇస్తామంటున్నారు.

శ్రీ ధనెంకుల నరసింహం :— హరిజనులకు బంజరు భూములను పట్టా ఇచ్చే విషయంలో ఎవరికి ఏ విధమైన అభ్యంతరం లేదు, ఆ భూమి గ్రామానికి సాముదాయకంగా ఉంచాలా అక్కరలేదా అనేది ఆలోచించి నిర్ణయం చేయాలని కోరుతున్నాను. ఇంతవరకు జరిగిన నిర్ణయాలు, నెల్లూరు జిల్లాలో దేనిపైనైనా నిష్పాక్షికంగా న్యాయంగా ప్రజల హక్కులను సంరక్షించడానికి, వారి అభిప్రాయాలు వినడానికి వీలున్నది, లేనిది ప్రభుత్వానికి పూర్తిగా తెలియక పోయినా మొత్తానికి తెలుసును, జరిగింది ఏదో జరిగిపోయింది, రైతులు ఎంత మొర పెట్టుకున్నా వినకుండా, పశువుల మేతకు ఉపయోగించే భూమిని, పశువులు నీళ్లు త్రాగడానికికూడా వీలులేకుండా గ్రామ ప్రజలందరు రౌరవాది నరకం పోయే పరిస్థితులలో, రాజకీయవేత్తలు వెనుకన ఉండి హరిజనులను ప్రోత్సహిస్తున్నారు. ఈ విధంగా జరిగితే గ్రామాలలోని పరిస్థితులు ఏమి అవుతాయో ఆలోచించాలి. 68 ఎకరాల భూమిలో 70 కుటుంబాలువారు సాగు చేసుకుని 200 పుట్లు ధాన్యం పండిస్తున్నారని చెప్పారు. అది నిజం కాదు. ఉదయగిరి తాలూకాలో 200 పుట్లు ధాన్యం పండించే గ్రామం ఏదైనా ఉంటే దానిని అక్కడనుంచి తీసివేయాలి. 70 కుటుంబాలున్నారనేది పూర్తిగా అబద్ధం. ఎకరానికి తూమెడు, తూమెడున్నర మించి ధాన్యం పండదు. పశువులు మేయడానికి వసతిలేని భూములు ఎన్నో ఉన్నాయి. అనాధీనం భూములు, బంజరు భూములున్నాయి. డి.సి. lands ఉన్నాయి, శివాయి జమా భూములున్నాయి. వాటిని ఇవ్వడానికి ఎట్టి ఆక్షేపణలేదు. వాటిని త్రోసిపుచ్చి రైతులను శాశ్వతంగా ఇబ్బందులలో పెట్టడానికి, రైతు వ్యవస్థను శిథిలం చేయడానికి, శ్రమజీవులను హతమార్చడానికి, రాజకీయవేత్తలు వెనుక ఉండి ఆడే నాటకంలో హరిజనుల పేరు చెప్పుకుంటున్నారు, ఈ సమస్యను తీవ్రంగా ఆలోచించాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఉపన్యాసం చెబుతున్నారు; బెల్లు కొట్టినా మానడంలేదు.

శ్రీ జి. లచ్చన్న :— వారు సలహా యిస్తున్నారు, ఏదో చర్చించుకోవచ్చునని. టైము అలాటుచేయండి.

శ్రీ వి. బి.రాజు :—అధ్యక్షా. నేను యెందుకు మనవిచేశానంటే కాస్టింగు ఒపినియన్సు ఆ గ్రామంగురించి వస్తున్నాయి. మల్లావారు చెప్పిన చరిత్ర చెప్పకుండా ఒకటి మనవిచేస్తున్నాను. ఆ గ్రామంలో ఉన్న ప్రజానీకంలో శాంతిని నెలకొల్పడానికి అక్కడవారు పీస్‌ఫుల్‌గా జీవితం గడపడానికి పరిష్కారం తీసుకురావాలి. హరిజన సమస్యకు రైతులకు జక్స్టాపోజిషనులో పెట్టి చర్చించవద్దు. అది మంచిదికాదు. కలెక్టరుగారు రిపోర్టు పంపించాలని కోరినారు. గౌరవసభ్యులు కలసినప్పుడు మనవిచేసాను. ఒకవేళ అటువంటి ఒపినియను నేను రావడం వలన యేదయినా మంచి అవుతుందంటే నేను తప్పకుండా నా పర్యటనలో ఆ గ్రామానికి వెళ్లి హరిజనులను రైతులను కూర్చో

...యిన్నారు సూచన చేసినట్లుగా వేరే భూము ఉన్నా యేమైతున్నా అక్కడ వారందరికి పరిష్కారం చేసి శాంతి నెలకొల్పడం ఉత్తమం. గౌరవ సభ్యులు పరిస్థిత్వంతో సహకరించాలని ప్రార్థిస్తున్నాను.

*re:* FIRE ACCIDENT IN LABOUR LOCALITY AT THANGULLAMUDI OF ELURU

శ్రీ ఎం. వెంకటనారాయణ:— యింతకు ముందు చెప్పాను ఏలూరులో రెండు ప్రమాదాలు జరిగినవి. 17 తారీఖున ఒక ప్రమాదం. 22 వ తారీఖున మరొక ప్రమాదం జరిగింది. అది మహమ్మదీయుల ప్రాంతంలో జరిగింది. ఇది హరిజనుల ప్రాంతంలో జరిగింది. ఇంతకు ముందు వివరాలు చెప్పాను. సూచన చేస్తున్నాను. ఈవాసి పరిశ్రమ కార్ఖానాలు తగులబడినవి యింతకు ముందు చెప్పాను. ఆ విధముగా తగులబడినచోట లోన్సు యిప్పించే యేర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను ఫైరు యింజను చెడిపోయినవి బాగు చేయాలి, చేనేత పారిశ్రామికులకు లోన్సు యిచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుని పాతికో యాభయ్యో, వందో యేర్పాటు చేయాలి. ఈవాసీలు పాడయినవి స్వయంగా చూశాను. ఒక్కొక్క ఈవాసీ 500 రూపాయలు ఖరీదు చేస్తుంది. అక్కడ కూలికి చేస్తున్నారు. ఎంతో నష్టం అయింది కాబట్టి వారికి లోన్సు యిచ్చే యేర్పాటు. ఆలోచన, పరిశీలన చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—వారు చెప్పినది మంచి సూచన. వారి కోరిక సమంజసమైనది. డ్రాటు రిలీఫు క్రింద డిస్ట్రెస్ తక్కావీ లోన్సు యిస్తున్నట్లే ఫైరు విక్టిమ్స్‌కి రిలీఫు దొరుకుతుందేమో వీలుంటే పరిశీలిస్తాను. గౌరవ సభ్యులను ఒకటి ప్రార్థిస్తున్నాను. యెవరెవరికి యెంత నష్టం వచ్చిందో పేరు వివరాలతో ఒక మెమోరాండం స్వరూపంలో ప్రభుత్వానికి యిస్తే మాట్లాడి డిస్ట్రెస్ తక్కావీ యివ్వడానికి వీలుంటుందేమో పరిశీలిస్తాను.

*re* : RETRENCHMENT OF WORKERS IN SINGARANI COLLIERIES

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, భారతదేశంలో రెండవ ముఖ్యమైనటు వంటి బొగ్గు గనులలో ఒకటైన సింగరేణి బొగ్గు గనులలో రోజురోజుకి పరిస్థితి అధ్వాన్నం అవుతున్న సంగతి సభ వారికి తెలిసినదే. అక్కడ అనేక మంది కార్మికులను రిట్రెంచిమెంటు చేయడం కొన్ని గనులను మూసివేయడానికి తలపెట్టడం కొన్ని శాఖలను క్రమక్రమంగా నిలిపివేద్దామనే ఆలోచనలో వుంది. ఇవన్నీ కూడా కార్మికులలో ప్రజలలో చాలా తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్న విషయం. 1966 సంవత్సరంలో 35,834 కార్మికులు వుంటే 1968 ఏప్రిలు వచ్చేసరికి 34,601 మంది కార్మికులే పనిచేస్తున్నారు. అంటే సుమారు 1,233 కార్మికులు రిట్రెంచి చేయబడ్డారు. అదే విధముగా అప్రెంటిసు విషయంలో యికముందు యెన్ని శాఖలను యే రకంగా మూసివేస్తారని ఆందోళన కలిగించు తున్న సమయంలో దీనిని సవ్యమైన పద్ధతిలో పరిష్కార మార్గం ఆలోచించి

సింగరేణి బొగ్గు గనులలో బొగ్గు నిలువ అయిపోతున్న యీ సమస్య గురించి సరియైన పద్ధతిలో ఆలోచించకుండా కార్మికులను రిట్రెంచిమెంటు చేయడం ద్వారా పూర్వం కంటె శ్రమను హెచ్చించడం ద్వారా ప్రభుత్వం పూనుకోవడం చాలా శోచనీయమైన విషయం. నిజానికి ప్రభుత్వం చెబుతున్న కారణం ఏమిటంటె మన బొగ్గు ఉత్పత్తి ఖర్చు హెచ్చు అవుతున్నది. కొనడం లేదు నిలవ ఉంటున్నది, ఆ కారణంవల్ల దీనిని పరిష్కారం చేయాలంటే మార్గాంతరం లేదు. రిట్రెంచి చేయాలంటున్నారు. ఇదే పద్ధతిలో గవర్నమెంటు కొనసాగితే మిగిలిన అనేక పరిశ్రమల్లో ఏ విధముగా తింటూ వచ్చినామో ఆంధ్రదేశ పురోభివృద్ధికి ముఖ్యమైన సింగరేణి బొగ్గు గనులు దెబ్బతినే ప్రమాదం వుంది, అక్కడవున్న కార్మికుల సంఘం దీనిని పరిష్కారం చేయడానికి ముఖ్యమైన సూచనలు ఆంధ్ర ప్రభుత్వానికి చేసినది. ముఖ్యమంత్రిగారికి నిన్న పంపించడం జరిగింది. అనేకమైన సూచనలు చేయడం జరిగింది, మొదట మాడర్నయిజు చేస్తే తప్పనిసరిగా ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది. మనదగ్గర బొగ్గు రైల్వేస్ అయితేనేం, సదరన్ రైల్వేస్, సెంట్రల్ సౌత్ రైల్వేస్ కొనడంద్వారా యీ సమస్య పరిష్కారం అవుతుందని అనేక సూచనలు చేయడం జరిగింది. మాడర్నయిజేషనుకోసం కార్మికులు తమంతటతాము ముందుకువచ్చి వంద రూపాయలు చొప్పున 20 వేల మంది కార్మికులు 2 కోట్లు ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాము, ప్రావిడెంటు ఫండు అక్కౌంటు నుంచి తీసి మాడర్నయిజు చేసి ఉత్పత్తి ఖర్చు తగ్గించి ఈ సమస్యను పరిష్కారం చేయండి అని కార్మికులు సూచన చేశారు. అక్కడ గ్రౌండు కోలు తయారుచేస్తే టన్నుకు 13 రూపాయలు ఆదాయము రావడానికి అవకాశం ఉంటుంది. తయారైన సరుకుకు వాగన్సు యిస్తే సక్రమంగా రవాణా చేయడానికి అవకాశం దొరుకుతుందని మనకు తెలుసును. ఇంతకుముందు శాసన సభలో వచ్చింది. వాగన్సులో కోలు యెక్కించి యెక్కడకి వెళ్లాయో తెలియదు. యెప్పటికి చేరుతాయో తెలియదు. రవాణాకు కావలసిన వాగన్సు కొరత తగ్గించి సమస్య పరిష్కారం చేయాలి. అదేవిధముగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం వారు యిస్తున్న డబ్బుకు వడ్డీ 130 లక్షల రూపాయల వరకు సాలీనా తీసుకోవడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితులు సింగరేణి బొగ్గు గనులలో ఉన్నప్పుడు ఆంధ్రదేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడడానిక 130 లక్షల రూపాయలకు మూడు సంవత్సరాలైనా మారటోరియం యివ్వాలని సూచనలు చేయడం జరిగింది. అంతేకాదు. కేంద్రం మోడర్నయిజేషను కోసమని యిస్తానని వాగ్దానం చేసిన నాలుగు కోట్ల రూపాయలు కనీసం అందులో సగమైనా యిస్తే యే రకమైన అవాంతరం రాకుండా పని జరుగుతుంది. అదే విధముగా మనకు ముఖ్యమైన బొగ్గు ఉన్నప్పటికి పరిశ్రమలు లేకపోవడంవల్ల చాలా యిబ్బంది కలుగతున్నది. కోల్ బేస్డ్ ఫెర్టిలైజరు ప్లాంటు లోటెంపరేచరు కార్బొనైజేషను ప్లాంటు పెట్టాలని యెంతో కాలం నుంచి ఆంధ్ర దేశంలో ఆందోళన జరిగింది. ఇవన్నీ ఆలోచించకుండా వారికి తోచినట్లు రిట్రెంచిమెంటు చేయడం ద్వారా కాస్ట్

ఆఫ్ ప్రొడక్షను తగ్గించడము, వర్క్ లోడు పెంచడము యీ రెండు మార్గాలు అవలంభించడం న్యాయం కాదు. అందుచేత యీ సూచనలన్నిటిని ప్రభుత్వం ఆలోచించాలి. కేవలం ఒక చిన్న కంపెనీలో పది మంది వర్కర్సును తీసేశారని చూడకుండా ఆంధ్రదేశ పురోభివృద్ధికి సవ్యమైన పద్ధతిలో తగిన చర్యలు తీసుకోకపోతే దెబ్బతింటుంది. అందుచేత కార్మిక సంఘం యిచ్చిన సూచనలను ఆలోచించి రిట్రెంచ్ మెంటు చేయకుండా పరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ).— అధ్యక్షా, సింగరేణి కాలరీస్ వానియోజక వర్గములో వున్నది. ఈ కంపెనీ మేనేజిమెంటు యొక్క అసమర్ధత, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చూపే నిర్లయ గురించి మనవి చేయదలచు కొన్నాను. అక్కడ కార్మికులను పనిలో నుంచి తీసివేయడానికి చూస్తున్నారు. Labour Training School ని వుంచుటవలన, wage board జీతాలు చెల్లించుట వలన కంపెనీకి నష్టము వచ్చినది అంటున్నారు. రాత్రింబగళ్లు కష్టపడి పని చేస్తున్న కార్మికులదా తప్పు మేనేజిమెంటుదా? తప్పు. ఔను పురోభివృద్ధి అని విద్యుచ్ఛక్తికి, రోడ్లకు ఖర్చు పెడుతున్నాము అని చెబుతారు. ఇదేమీ కొత్తగా జరుగుతున్న పనులు కాదు. 1889 లో ఈ కంపెనీ ప్రారంభమైనది. అప్పటి నుంచి జరుగుతున్నది 1964 నాటికి 31 లక్షల 50 వేల రూపాయలు ఈ కంపెనీలో నిల్వవుండేది ఇప్పుడు మొత్తమంతా ఆ మేనేజిమెంటు వారు కాజేసినారు. నిపుణత్వము కల కంపెనీ అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి S. K. Dey గారు 1966 లో సర్టిఫికెట్ ఇచ్చినారు. 1966-67 నాటికి 9 లక్షలు నష్టము అని చెబుతున్నారు. 6 వాటాలు రాష్ట్ర ప్రభుత్వానివి. 4 వాటాలు కేంద్ర ప్రభుత్వానివి. వాటా ధనము 588 లక్షలు. మేనేజిమెంటు వారు ప్రభుత్వ డబ్బు యావత్తును దుర్వినియోగము చేస్తున్నారు. ఆఫీసర్సు మోటారు కార్ల పెట్రోలు ఖర్చులు 2 లక్షలు. ఆఫీసర్ల బంగాళాలకు 8 లక్షలు. వారి దగ్గర వున్న peons కి నెలకు 70 రూపాయలు extra గా పెంచి నెలకు 50, 50 రూపాయలు ఖర్చు పెడుతున్నారు. హైదరాబాదులో Director Office ని ఎందుకు వుంచాలో అర్థము కావడము లేదు. ఇతర కంట్రాక్టర్సు, రైల్వేవారు, బొగ్గు వ్యాపారస్థులతో వున్న సంబంధమును పోగొట్టుకోడానికి బాధ్యులు కార్మికులా లేక మేనేజిమెంటా? వెంటనే విచారణ చేయించడానికి ఒక కమిటీని వేయాలని, ఇప్పుడున్న మేనేజిమెంటును తొలగించి కొత్త మేనేజి మెంటును వేయాలని కోరుచున్నాను. కూలీలు యిచ్చిన అర్జీకాపీని పంపిస్తూ, కార్మికులకు న్యాయము చేకూర్చాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు.— అధ్యక్షా, ఇది 2 వేల మంది కార్మికులకు సంబంధించిన సమస్య. సింగరేణి కాలరీస్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర

ప్రభుత్వానికి ప్రత్యేకమైన బాధ్యత వున్నది. ఈ కంపెనీలో 20 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. అక్రమముగా 2 వేల మందిని retrench చేస్తున్నారు. మానవతాదృక్పథముతో చూడడమే కాకుండా ఇది ఈనాడు పారిశ్రామిక విధానానికే తీరని దెబ్బ అని, మన ప్రభుత్వానికి అప్రతిష్ట వచ్చే పరిస్థితి ఏర్పడుతున్నదని మనవి చేస్తున్నాను. మన లేబరు డిపార్టుమెంటు తగిన చర్య తీసుకోవలసివుంది. అవతల కేంద్ర ప్రభుత్వ లేబరు డిపార్టుమెంటు వున్నది. ఈ పరిశ్రమలో కేంద్రానికి, రాష్ట్రానికి 6 : 4 రేషియో క్రింద వాటాలున్నవి. మొన్నటివరకు లాభాలు వచ్చినవి. 1966-67 లో నష్టము వచ్చినదని అంటున్నారు. దీనికి కారణము మేనేజిమెంటు అసమర్థత. Retrench చేయబడిన కార్మికుల విషయములో ప్రభుత్వము చర్య తీసుకోవాలి. కార్మికుల జీవనోపాధికి యిబ్బంది కలుగచేయడము చాల శోచనీయమైన విషయము. మంత్రిగారు, వారి డిపార్టుమెంటు వారితో అక్కడకు వెళ్లాలని, కేంద్ర లేబరు మినిష్టరును పిలిపించాలని కోరుచున్నాను. అక్కడున్న unions తో చర్చించాలని కోరుచున్నాను. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుచున్నాను. ఇది పిచ్చయ్యగారి నియోజకవర్గములో వున్నది. వారు కాంగ్రెసు సభ్యులు, సాధువు. ఈవిధంగా 2 వేలమంది కార్మికులను retrench చేస్తున్నారు అంటే సహృదయముతో గమనించి తగిన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय । यह जो ध्यान आकर्षण प्रस्ताव है उस के संबन्ध में एक दो बातें आपके सामने रखना चाहता हूं । सिंगारेनी कालरीज जैसे कारखाने में नुकसान होना या माल का जमा होजाना इस का क्या कारण है इस की जांच होनी चाहिए । करीब दो करोड रुपये मजदूर इस की आधुनिकीकरण के लिए देने तैयार हैं । सरकार को इस पर विचार करके यह फैसला करना चाहिए कि इस सहयोग से किस तरह लाभ उठाएं । कोअी अच्छी सरकार हो तो जरूर इस पर विचार करेगी ।

दूसरी चीज यह कि पहले कोअेले के आने जाने पर जो पाबन्दी थी वह पाबन्दी उठजाने की वजह से वहां पर माल जमा होगया है । बीहार से यहां ससता कोअेला आरहा है । बेहार इतनी दूर होने के बावजूद वहां से यहां आकर ससता बिकता है और हमारे घर ही का जो कोअेला है वह घर ही में महेंगे बिकता है । इस पर विचार होना चाहिए । मैं एक और बहुत ही महत्वपूर्ण सुझाव देना चाहता हूं आंध्र प्रदेश में सिंगारेनी कालरीज बहुत ही महत्वपूर्ण परिश्रमिक उद्योग है! नौकरी के हिसाब से नहीं लेकिन कारखाना तो है । उस के लिए एक जांच बिठाअी जानी चाहिए कि क्या कारण है जो वहां इतना नुकसान हो रहा है और वहां का माल नहीं उठता और उस के आधुनिकीकरण किया जासकता है उस के लिए इतनी देर क्यों की जारही है ।

శ్రీ సి. వి. కె. రావు :— 500 మంది రెండర్స్ సర్‌ప్లస్ అన్నారు. వారిని లెయిడాఫ్ అన్నారు. అది రిట్రెంచ్‌మెంటు కాదంటున్నారు. నాకు అర్థం కావటంలేదు.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి :—లెయిడాఫ్ దేనిని అంటారో, రిట్రెంచ్‌మెంట్ దేనిని అంటారో, సస్పెన్షన్ దేనిని అంటారో, డిస్‌మిస్ అని దేనిని అంటారో, టర్మినేషన్ అని దేనిని అంటారో మీకు బాగా తెలుసు.

శ్రీ సి. వి. కె. రావు :— "అన్నమైతే నేమిరా, సున్నమైతే నేమిరా, అన్నమే తిందాామురా" అన్నట్లు ఈ టెక్నాలజీస్ సరేనండీ, వారు లేబరు మినిష్టరు. నేను లేబర్ లీడరును. వారిని పనుల నుండి తొలగించినప్పుడు వారిని పనులలో వుంచమని మేము అడుగుతున్నాము. వారు చెప్పింది రిట్రెంచ్ అయినవారు లేరు, లెయిడాఫ్ చేశామని. అందుచేత వారిని పనులలో పెట్టు కోటానికి ఏమి చర్యతీసి కొంటారని అడుగుతున్నాను.

श्री बदरी विशाल पित्ती :—मैं ने एक बुनयादी सवाल उठाया था लेकिन उस का उसी घिसी पिटी शब्दावली में उत्तर दिया जा रहा है।

श्री के. लक्षमण बापूजी :—आप ने इनक्वाइरी के लिए कमीशन बिठाने के बारे में कहष है। माइनिंग और इंडस्ट्रीज डिपार्टमेंट इस पर विचार करेंगे। जहां तक लेबर का संबकल है वह लेबर लीडर्स से बात चीत कर रहे हैं और मुझे विश्वास है कि कोअी विचार न्एनि आएगा।S

శ్రీ పి. హెచ్. రామేశ్వరరావు :—ఈ వ్యవహారంలో కేంద్రప్రభుత్వం నుండి డబ్బు ఏమైనా రావలసి వున్నదా? వుంటే రాబట్టటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి :—ఆ ఫిగర్సు లేవు.

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENT TO THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION REGULATIONS, 1963

Sri P. V. Narasimha Rao :—Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the amendment made to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 issued in G. O. Ms. No. 282, General Administrations (Service-A), dated 1th May 1968 in accordance with Clause (5) of Article 320 of the Constitution.

Mr. Deputy Speake :—Paper laid on the Table.

## GOVERNMENT RESOLUTION

### *Re* : COMMONWEALTH PARLIAMENTARY ASSOCIATION

Sri P. V. Narasimha Rao :—Sir, on behalf of the Leader of the House, I beg to move :

"That a Branch of the Commonwealth Parlimentary Association be formed for the Legislature of Andhra Pradesh and the Secretary to the State Legislature be authorised to take necessary steps

for organising and affiliating the Branch to the Commonwealth Parliamentary Association".

Mr. Deputy Speaker :—Resolution moved.

Sri P. V. Narasimha Rao :—Sir, in this connection a note has been circulated to the members of the House giving details regarding the Commonwealth Parliamentary Association and the benefits that would accrue to any member-Association which enrols itself as a member of the Commonwealth Parliamentary Association. I request the House to pass this resolution so as to enable the Andhra Pradesh Legislature also to get membership in the Commanwealth Parliamentary Association.

శ్రీ వి. పాలవెల్లి :— ప్రతి మెంబరుకూడా దానిలో మెంబరు కావటానికి అవకాశం వున్నదా లేక House మొత్తం member కావాలా?

Sri P. V. Narasimha Rao :— The entire House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇది చాలా అవసరమైంది. ఆంధ్రప్రదేష్ ఏర్పడినప్పటినుండి మనం ప్రయత్నం చేశాము. లెజిస్లేటర్సు క్లబ్స్ అని, పార్లమెంటరి లెజిస్లేచర్ ఎసోసియేషన్ అని మనం పెట్టాము. అనంతశయనం అయ్యంగార్ స్పీకరుగా వుండగా ప్రారంభోత్సవం చేశారు. దానికి పి.వి. నరశింహారావుగారు, నేను సెక్రటరీలుగా వున్నారు. స్పీకరుగారు దానికి చైర్ మెన్. ఆ విధమైన ఎసోసియేషన్‌లు పెట్టాము. కామన్వెల్త్ ఎసోసియేషన్‌లో చేరటమా లేదా అని అభిప్రాయం వచ్చింది. కాశేశ్వరరావుగారి నేషనల్ సెంటిమెంట్స్ కొంత అభ్యంతరం పెట్టాయి. ఇప్పుడు నేషనల్ సెంటిమెంట్స్‌తో కాంప్రొమైజ్ కావటం లేదు. కాని ఇవాళ వున్నదాన్నిబట్టి పార్లమెంటరి ఎసోసియేషన్‌వల్ల ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్ళే అవకాశం వుంది. పార్లమెంటునుండి వెడుతున్నారు. మైసూరు స్టేటు మంత్రిగారు దాని తరఫున ఇంగ్లండు 2 నెలల రిఫ్రెష్ కోర్సుకు వెళ్ళటం జరిగింది To study the democrasy in every country in the world అనే దానికి వున్న పరిస్థితుల్లో మన ప్రభుత్వం ఇవేళ దానిని move చేయటం హర్షదాయకం. కామన్ వెల్తు అనేదానికి కొంత సెంటిమెంట్ వున్నది. అది ఇప్పుడు express చేయకపోతే న్యాయంకాదు. కాని యిప్పుడు ఆ సెంటిమెంటుకోసం చూడకుండా మనం కలసి మన అసెంబ్లీనుండికూడా పంపాలి. క్రిందటిసారి స్పీకరుగారు సోవియట్ యూనియన్ వెళ్ళినప్పుడు కమిటి తరఫున వెళ్ళలేదు. అప్పుడు ఖజక్‌స్థాన్‌నుంచి ఒక Parliamentary deligation వచ్చారు. వాళ్ళు యిక్కడికి వచ్చినప్పుడు ప్రత్యేకంగా మన స్పీకర్‌గారిని పిలిచారు. All India Parliament తరఫున Indian Parliamentary Delegation రావాలని ఆ country పిలిచినప్పుడు వారు పేర్లనువేస్తే మళ్లీ వారి పేరును తప్పించినారు. ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయినటువంటి బి. వి. సుబ్బారెడ్డిగారు దాంట్లో వున్నారా? లేరా? అని అడిగితే వున్నారని చెప్పేవి, వారు add చేసినతరువాత పిలుస్తామనిఅన్నారు. ప్రత్యేకంగామనకున్నా ఆ area కు చెందినటువంటి కాన్స్టెంటుకున్నా సంబంధం వుంది. మనం ఇదివరకు ఎప్పుడూ అక్కడికి వెళ్ళలేదు. దీని membership ఎట్లా వుంటుంది

అంటే, అసలు మన legislatureయూనిట్ మొత్తం member గా అయిపోతాము మనం ఇండియాలో ఒక member అవుతాము. Assembly మొత్తం, Legislature మొత్తం కూడాను అసలు it will become a part of the whole committee అది ఒక కమిటీ. దాని క్రింద మరొక చిన్న committee ఏర్పడుతుంది. ప్రెసిడెంట్ స్పీకర్. సెక్రటరీలు secretaries వుంటారు. వీళ్ళమైనా దానితో corespond చేస్తారు మనకు journals, అవి వస్తాయి. మనం అనాదినుంచీ దీనికి దూరంగా వున్నాము. ఒక orbit of Parliamentary life లో World Parlamentary fraternity లో మనం చేరడానికి యిది సంబంధించినటువంటిది కనుక దీనిని నేను పూర్తిగా బలపరుస్తూ దీనిని అనుబంధం మే కాకుండా ఒక effective role మనం play చేయవలసినటువంటి అవసరం వుంది అని, యిప్పుడు మన శాసనసభకు ఏ గౌరవం అయితే వుందని మనం feel అవుతున్నామో అది reflect అయ్యేటట్లుగా ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— దీని విషయమై విరోధం ఎవరికీ లేదు.

Sri C. V. K Rao :—The Government may not be aware of a resolution like this and the importance of the resolution like this. We are not going to oppose this. But the Government must know its mind. They have not given an opportunity Sir.

Mr. Deputy Speaker :—I will give you an opportunity later.

Sri C. V. K. Rao :—The resolution should have been circulated a little early. We should have contributed properly

Mr. Deputy Speaker :—They have not given but I am going to give you an opportunity.

Sri C. V. K. Rao :—Where is the time for the amendments ? Make it a broad based and make it an effective thing. Every member has got to participate in this As a Member of the Legislature, we are not addressing the Commonwealth Legislators.

Mr. Deputy Speaker :—Mr. Rao, do not take that opportunity If you have got any amendment, you can even suggest later on. Suppose if we pass it to-day it would be effective. It would not be ineffective. If you have got any suggestion to make you can just send amendment some time in the next session.

Sri C. V. K. Rao :—Here when a resolution is there, as a Legislator. I must effectively participate.

Mr. Deputy Speaker :—You are effectively participating in everything.

Sri C. V. K. Rao :—But all the same I cannot permit the vernment to come with such skeleton resolution on an important thing like this. The want to participate in Commonwealth Parliamentary Bodies. Now what do they mean by that ? But I have got my sentimental objection to it. I treat other Parliamentarians

equal to me. But here so called Commonwealth is a peculiar thing intende for Anglo-Saxan race. Where do they come in ? I fought against the Anglo-Saxons. If it is said that there is a World Parliamentarian Body, I want to know from the Government What is this Parliamentarian Body ? If it is not let us take the lead to from the World Parliamentarian Body. For that I must effectively participate. I should have a say in this.

Mr. Deputy Speaker :—I told you that I would give you some time and you have already taken it.

Sri C. V. K. Rao :—This is only introductory.

Mr. Deputy Speaker :—You had already taken sufficient time and you have made observations.

Sri C. V. K. Rao :—You give me some chance Sir, otherwise permit me to come to brass tracks. On the resolution I wanted to speak. Just the resolution has come and it should not be known to the people outside as though it is something ; let it go.

Mr. Deputy Speaker :—If Members feel and want discussion I have not got enough time.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—C.V.K. రావుగారు ఒక్క introduction కే 10 నిమిషాలు తీసుకుంటే మాలాంటివాళ్లమేం కావాలండి

శ్రీ సి.వి.కె. రావు :—వెంకటనారాయణగారు నాకెప్పుడూ వ్యతిరేకమే.

శ్రీ ఎం వెంకటనారాయణ :—సి. వి. కె. రావుగారు దీనిని వ్యతిరేకిస్తున్నారా? బలపరుస్తున్నారా? ఏ సంగతి సరిగా చెప్తారా?

శ్రీ సి.వి.కె. రావు :—నేనేమీ వ్యతిరేకించడం లేదు.

శ్రీ కె. రామనాథం :—మేము main opposition వారము. మేము కూడా కొంచెం మాట్లాడవలసి వుంటుంది.

Mr. Deputy Speaker :—I will give an opportunity.

Sri C. V. K. Rao :—"That a Branch of the Commonwealth Parliamentary Association be formed for the Legislature of Andhra Pradesh and the Secretary to the State Legislature be authorised to take necessary steps for organising and affiliating the Branch to the Commonwealth Parliamentary Association". That is the Resolution. What is this for the Government? Now, we have had no branch previously. They have got to come out. They would be meeting. There should be a definite constitution for this Commonwealth Parliamentary Association. How is a Branch formed? The way in which the Government functions—though the Government does certain good things, certain important things but the most of which the goodness of which - they themselves are totally ignorant. It is just like Alice in wonderland. The Government and the Present Ministers are like Alice in Wonderland. Sir, when an important thing has come before the Legislature, where experienced men like us are here and when a Parliamentary Association is formed. is it intended for the Secretary as though the Secretary is the most impor-

tant person ; is it the Secretary that forms ; that does the thing; that runs the show? Not so. Therefore what we wanted is let the Government come with the entire Constitution of the Commonwealth Parliamentary Association, Where were the reports of last year. Let the Government place all that on the Floor of the House. We as Parliamentarians are facing certeining hardships. We feel proud of our own tradition. We feel certain hardships. The reason is we have links with the advanced democratic countries· Why we are only confined ourselves with the Commonwealth? There is the World Parliamentary Body and if there is no such World Parliamentary Body, now we can as well suggest through the Central Government. Let us encourage the World Parliamentary Body. If World Tamil Conference could come why not the World Parliamentary Association? As Legislators representing people and as people contributing to the democratic growth of this country, why not we in a matter like this take the lead. On the other hand, the Government is going on in a formal way and therefore, my request, Sir, is let the Constitution and the old reports on this be circulated to the Members and then let a date to fixed or at least three hours be fixed for discussion on the subject.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఇదీ చాలా ముఖ్యమైనది. తరువాత వచ్చేబిల్లుకూడా చాలా ముఖ్యమైనదే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఆఁ... లేదంటున్నారు. మీరు పాతమాటలే చెప్తున్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఈ తీర్మానంయొక్క content గురించిగాని, తీర్మానంయొక్క ఉద్దేశ్యం గురించిగాని అంతగా ఏ రాజకీయపార్టీ వాళ్లూకూడా పెద్దగా బేధించవలసిన అవసరం ఏమీ కనపడడంలేదు. అదే వావిలాలగారుకూడా చెప్పినారు అనుకుంటున్నాను. కాని దానిలోవున్న కొన్ని purposes అనే సమస్య కాకుండా ఈ నాడు ఏ పద్ధతిలో ఏ ఏ traditions ను పురస్కరించుకొని ఈ తీర్మానాన్ని తీసుకువచ్చినారూ అనే విషయం చూస్తే అందులోనూ, మనం ఏ tradition లో ఈ 20 సంవత్సరాలు పెరిగినామో, ఇంకా ఏ tradition ను అభివృద్ధి చేసుకుందామని ఆలోచన చేస్తున్నామో, అటువంటి మన సంస్కృతికి, మన సంస్కారానికి, మన పరిణామానికి అగాధం కల్గించే పద్ధతిలో ఈ నాడు ఈ తీర్మానాన్ని తీసుకురావడం జరిగింది. ఇది Commonwealth Parliament ల యొక్క సమావేశం అంటున్నారు. ఈ భారతదేశమే కాకుండా యావత్ప్రపంచంలో వున్నటువంటి ప్రజా స్వామ్య దేశాలలో, Socialist దేశాలలో Parliamentary పరిపాలనలు సాగుతూనే వున్నాయి. వాటియొక్క Constitutions లో తరతమ భేధాలు వున్నా, వాటిలో ముఖ్యమైన కొన్ని పునాది బేధాలుకూడా వున్నాయి. ఎన్ని భేధాలు వున్నప్పటికిన్ని ఈ విభిన్న పద్ధతులలో Parliamentary కార్యక్రమాలు సాగుతున్నటువంటి దేశాలలో తను ప్రజాస్వామ్య వ్యవస్థను, సోషలిస్టు వ్యవస్థను, కొన్ని నిర్మాణం చేసుకొని పోతున్నటువంటి అనేక దేశాలయొక్క, వారి

ప్రతినిధిగా ఉన్నటువంటి ఒక ప్రపంచ సమాఖ్య, సమావేశాలనే కాని వారి పరస్పర అనుభవాలను exchange చేసుకోడానికి అవకాశాలు కలిగే అవకాశాన్ని కాని వీటన్నిటికీ మనం అంతాకూడా సుస్వాగతం చెప్పవలసినదే మనం అంతా కూడా వాటిని అంగీకరించవలసినదే. ఈ నాడు మనకు కలిగిన ఈ ఆలోచన కూడా ఏ పరిస్థితులలో కలిగిందో మనం ఆలోచించాలి. మన భారతదేశం, మన భారతదేశం యొక్క Parliamentary చరిత్ర, మనయొక్క అనుభవం, ఈ నాడు ఈ British Commonwealth యొక్క, పార్లమెంటుల యొక్క పరిధిలో లేకుండా దానికి వున్న పరిధులుదాటి యావత్ప్రపంచ పార్లమెంటులయొక్క సంపర్క సంబంధాలయొక్క వాతావరణంలో చేరి చాలా కాలం అయిపోయింది. ఈ విషయం మంత్రిగారికి తెలియదా? ఇటువంటి పరిస్థితుల్లో యిది దానికి విరుద్ధంగా వుందా అంటే విరుద్ధంగా లేకపోవచ్చు. కాని దానికి అనుకూలంగా మాత్రం లేదు. ఆ ఉద్దేశాన్ని పూర్తిచేసే విధంగా లేకుండా పరిమితమైన పరిధుల్లో, పరిమితమైన ఉద్దేశాలతో మనకు అసంతోష కరంగా, అయిష్టంగా వుండేటటువంటి లాంఛనాలను జ్ఞాపకం చేస్తూ మన ముందుకు వస్తున్న తీర్మానం కాబట్టి దీన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. దీనివల్ల ప్రయోజనం లేదు. కామన్వెల్తు అని చెప్పారుగాని "బ్రిటిష్" అంటే సంపూర్ణంగా దాని ఉద్దేశ్యం బయటపడేది. లేదా Commonwealth of Parliaments అన్నాకూడా యింకో రకంగా వుండేది. అలా కాదు. Commonwealth Parliamentary Association కనుక అది అచ్చంగా బ్రిటిష్ కామన్వెల్తు పార్లమెంటరీ అసోసియేషను. దాని వెనుక నిగూఢంగా వున్న అర్థం బ్రిటిష్ పార్లమెంటరీ. ఆ పదాన్ని అనకుండా Independent countries అని దానికి qualification పెట్టి న్యాయంగా పరిమితమైన పార్లమెంటరీ దేశాల యొక్క సంబంధాల పేరుతో ఉపయోగపరచడం తప్పితే అంతకంటే ఉన్నతమైన ముఖ్యమైన అవసరాలను తీర్చేదిగా లేదు కాబట్టి దీన్ని వ్యతిరేకిస్తున్నాను. ఈ పద్ధతిలో కాకుండా మన ఆంధ్ర శాసనసభకు గాని, భారతదేశంలో వున్న పార్లమెంటుకుగాని వున్నటువంటి సోదాను, తాహతును, దానికి ప్రపంచంలో వున్నటువంటి స్థానాన్ని పురస్కరించుకుని యావత్ప్రపంచంలోనే ఈపార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించిన అన్ని దేశాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి సంప్రదాయాలూ, అనుభవాలూ నేర్చుకోవడానికీ ఏదైనా ఆచరణకు పూనుకుంటే అప్పుడు మనం దాన్ని ప్రోత్సహించాలే కాని ఈ పద్ధతిలో దీన్ని అంగీకరించడానికి మేము సమ్మతంగా లేమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామనాథం :—అధ్యక్షా, ఈ కామన్వెల్తు పార్లమెంటరీ అసోసియేషన్‌లో మనం సభ్యులుగా చేరడమనేది చాలారోజుల క్రితమే జరిగివుండవలసిన విషయం. దానికి వున్న ఉపయోగాలగురించి మిత్రులు చాలామంది చెప్పారు. కామన్వెల్తు అసోసియేషనుతో వున్నంత మాత్రాన యితర ప్రజాస్వామిక దేశాలతో కాని, సోషలిస్టు దేశాలతో కాని మనం సన్నిహిత సంబంధాలు జరుపు కోవడానికి అభ్యంతరం వుండదు. ప్రపంచ రాజ్యాలు అన్నిటితో కూడిన

పార్లమెంటరీ అసోసియేషను వుండటట్లయితే అది చాలా ముదావహంగావుండేది అది లేనందువల్లమాత్రాన మనం కామన్వెల్తు పార్లమెంటరీ అసోసియేషనులో వుండకూడదు అనే విషయంకూడా సబబుగా కనిపించదు. ఒకరితో ఒకరు సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి అటువంటి అసోసియేషన్లు చాలా అవసరం. కామన్వెల్తు అన్నందువల్లమాత్రాన మనం దాన్ని వ్యతిరేకించడం అంత సబబుగా వుండదని నేను అనుకుంటున్నాను. మనం ప్రస్తుతం కామన్వెల్తులో సభ్య దేశంగానే వున్నాము. అయినప్పటికి మనం స్వతంత్ర దేశంగానే వున్నాము. ఇది ప్రస్తుతం కామన్వెల్తుకే పరిమితమైవున్నప్పటికి ఇతర స్వతంత్రదేశాలతోనూ సోషలిస్టు దేశాలతోనూకూడా మనం సంబంధాలు ఏర్పాటుచేసుకొని, ఆదేశాలకు రాకపోకలు ఏర్పరచుకొని వాటి ప్రజాస్వామిక పద్ధతులనుకూడా పూర్తిగా అర్థం చేసుకోవచ్చు. ఈ బిల్లును యిప్పటికైనా ప్రభుత్వం వారు తీసుకువచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఈ అసోసియేషను కొనసాగిస్తూ వీలైనంత తొందర్లో ప్రపంచ పార్లమెంటరీ అసోసియేషనును కూడా ఏర్పాటు చేసుకొని దాంట్లో భాగస్వాములం కావడానికి ప్రయత్నిస్తే బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ టి. యస్. మూర్తి : —ఇది తొందరపడి తీసుకువచ్చిన తీర్మానమే అని నాకు అనిపిస్తున్నది. స్వరాజ్యం వచ్చినప్పటినుంచి ఈ రోజువరకూ వసుధైక కుటుంబాన్ని ఏర్పరచాలని ఒక దృక్పథం మనకువుంది. వసుధైక కుటుంబం పోయి కేవలం కామన్వెల్తు పరిమితికే వున్న ఒక అసోసియేషన్‌ను form చేయడానికి ప్రయత్నించడం కొంచెం శోచనీయం అనిపిస్తోంది. అసలు కామన్వెల్తులో ఎన్నాళ్ళుంటామో మనకే నమ్మకం లేదు. మొన్నటి పాకిస్తాన్ Aggression సమయంలో బ్రిటిష్ వాళ్ల చర్యలను మనస్సులో పెట్టుకున్నట్లయితే మనం కామన్వెల్తులో ఎన్నాళ్లుంటామో మనకే నమ్మకం లేదు. భారత దేశం మొదటినుండీ play చేస్తున్న role చూస్తే అన్ని దృక్పథాలను ఒక చోటకు తీసుకవచ్చి, అన్నిటినీ సమన్వయం చేయడానికి ప్రయత్నిస్తున్న మనం యిప్పుడు ఒకే ఒక view point కు సరిపోయేదానిలో చేరినట్లయితే మన foreign policy కి దెబ్బ తగులుతుందేమోననే అనుమానం నాకుంది. ఇప్పుడు వున్న సోషలిస్టుదేశాల parliamentary system మనకు ఈ రోజు యిష్టం లేకపోవచ్చు. కాని వాటిలోకూడ మార్పులు వస్తున్నాయి. ఉదాహరణకు జెకోస్లేవేకియా తీసుకోండి. అక్కడ అనేకమైన మార్పులు వస్తున్నాయి. అందువలన ప్రపంచంలోవున్న పార్లమెంట్సు అన్నిటినీ కలిపి ఒక Association form చేసినట్లయితే మన ప్రభావం వాళ్లమీద, వాళ్ల ప్రభావం మనమీద పడటంవలన అన్నిటికీ సరిపోయే సమన్వయమైన పార్లమెంటును సృష్టించుకోవడానికి వీలౌతుంది. అందుచేత ఈ పరిస్థితులలో ప్రత్యేకించి ఒక కామన్వెల్తుకు అందులోనూ మనం ఎన్నాళ్లు వుంటామో నమ్మకంలేని కామన్వెల్తుకు, ఎప్పుడు ఏ అగ్ని పరీక్ష వచ్చినా మనలను వ్యతిరేకించే అనేక దేశాలు వున్న కామన్వెల్తుకు మనం కట్టుబడివుండే పరిస్థితులు తీసుకవచ్చినట్లయితే మనకుకూడా Brain washing అయి మన దృక్పథమే ప్రక్కదారులు పడుతుందేమోననే భయంకూడా

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కామన్వెల్తును మన అసెంబ్లీ కూడ oppose చేసింది. కాని దేశంలో వున్న అన్ని అసెంబ్లీలు, పార్లమెంటుకూడ యిందులో వున్నాయి. మనమే isolate అయినాము. అందుచేత with all the reservations about the Commonwealth— యిందులో చేరడం— యితర దాంట్లో contact to open the window వుంటుందని చెప్పాను. Misunderstanding లేకుండా వుండడం కోసం యిదే అభిప్రాయం మళ్ళీ clarify చేస్తున్నాను.

Sri P. V. Narasimha Rao :—Sir, there appears to be an impression that we are forming something now. There is no such thing as the formation of a new body now which does not exist. We are only seeking to join the commenwealth Parliamentary Association which is already functioning since a long time. Parliament of India is already a member; most of the State Legislature are already members including Madras, Mysore and so on. We were to have become members long ago, 8 or 10 years back, but somehow certain steps have not been taken. Therefore, as Mr. Vavilala Gopalakrishnayya has pointed were isolated in a way and we were deprived of some advantage which would have accured to us if we had been members. There is no question of wounderland or 'sunderland'. Besides that, Sir, it is not a bar to forming world association. It is a different matter. This has a limited purpose. It is to take steps to see that our Legislature becomes a member of the Association,

The Secretary is not going to make nominations. Our Branch will have its own office bearers. The Secretary will only send notices and convene meetings. We shall form our own associatiod.

నేను మంత్రిగారిని కోరేది ఆ పార్లమెంటరీ అసోషియేషనుయొక్క Proceedings annual report మా ముందు పెట్టివుండినట్లైతే మేము effective గా contribute చేయగలుగుతాము. అది మా కోరిక. ఇంతకుముందు మనం దీంట్లో automatic గా కావచ్చు. కాని నేను చెప్పేది ఏమంటే World Parliamentary Body అనేది యింతవరకూలేదు కాబట్టి దాని ఏర్పాటుకు ఒక తీర్మానం దీనితో జతపరుచవచ్చు.

శ్రీ పి. వి. నరసింహారావు :—దీనితో అది జతపడదండి.

Sri C. V. K. Rao :—One clarification, Sir.

Mr. Deputy Speaker :—That is a separate thing. We shall have a non-official resolution on a non-official day.

There is an amendment given notice of by Sri K. Govindarao :

" after the word 'that' omit the words 'a Braneh of the Commenwcalth Parliamentary Association .. ' and added the words 'efforts may be made to form a world Parliamentary Association by the Legislature of Andhra Pradesh through the Parliament of India........"

Nobody will object to it, but as I said we can have a separate resolution by itself.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—దీంట్లో అది యిమడదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అందుకే నేను గోవిందరావుగారిని ఉపసంహరించుకోమని కోరుతున్నాను. Non official resolution move చేయడానికి ఒక procedure వుంది.

శ్రీ సి. వి. కె. రావు:— సవరణ మెంటు ఒప్పుకుంటు పర్యాయము కదండీ! పోనీ వారే ఉపసంహరించవచ్చు

శ్రీ కె. గోవిందరావు :— Isolate కావాలనే ఉద్దేశ్యం ఎవరికీ లేదు. సాధ్యమైనంతవరకూ యితర పార్లమెంట్సుతో సంబంధం పెట్టుకోవాలనే వుంది. కాని Commenwealth Parliamentary Association పేరుతో వచ్చేసరికి అది చాలా revolting గా వుంది. అసలు కామన్వెల్తు పని ఏమిటని అయిపోయింది దక్షిణాఫ్రికా సమస్యలాంటి సమస్యలు దీనితో ముడిపేసుకు వుండడం వల్ల మన జాతీయ సాంప్రదాయాల దృష్టితో చూసినా అందులో enter కావడం అనేది ఎంతవరకూ ఉపయోగకరం అనే అనుమానం కలుగుతున్న రోజులివి. అందువల్ల దీన్ని ఈ పద్ధతిలో చేసేకన్నా World Organisation పెట్టుకోవడమే మంచిదని నా అభిప్రాయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇది దీంట్లో యిమడడం లేదు. అందుచేత దీనికి అమెండుమెంటు పెట్టకుండా ప్రత్యేకంగా ఒక non-official resolution మీరు తేవచ్చుకదా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —South Africa, Rodesia దీంట్లో Members కావు.

Mr. Deputy Speaker :—Are you moving amendment Mr. Govinda Rao ? Please withdraw it.

శ్రీ పి. వి. నరసింహారావు :—వద్దండి. అది Move చేయడం అంత మంచిది కాదు.

శ్రీ కె. గోవిందరావు : —ఇంతమంది చెబుతున్నారు కనుక ఒప్పుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"That a Branch of the Commonwealth Parliamentary Association be formed for the Legislature of Andhra Pradesh and the Secretary to the State Legislature be authorised to take necessary steps for organising and affiliating the Branch to the Commonwealth Pariamentary Association."

The motion was adopted.

## GOVERNMENT BILL

### THE ANDHRA PRADESH EXCISE BILL, 1968

The Minister for Excise and Prohibition (Sri V. Satyanarayana Rao) :- I beg to move :

"That the Andhra Pradesh Excise Bill, 1968, be read a first time."

Mr. Deputy Speaker :—Motin moved.

శ్రీ వి. సత్యనారాయణరావు :—అధ్యక్షా, ఈ Excise Bill ఇంతకుముందు ఉన్నటువంటి మూడు బిల్సును సంయుక్తంగా చేయడమే కాకుండా, దీంట్లో 14, 15 clauses క్రొత్తగా చేర్చడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఎప్పుడో Constitution కు ముందు తయారుచేసినటువంటి Telangana Drug Act ఒకటి, తరువాత Andhra Pradesh Abkari Act, Telangana area కు సంబంధించిన Act ఒకటి, Andhra Pradesh Abkari Act 1886, ఈ three Acts ను జాగ్రత్తగా సమన్వయం చేయడమున్నూ, దీంట్లో ఏమైనా లోపాలు ఉంటె, వాటిని సరిద్దుకోడానికి ప్రయత్నంచేసి, ఈ Act ను తీసుకురావడం సంభవించింది. దీనిని ప్రత్యేకంగా ఈ తెలంగాణాలోగాని, లేకపోతే Andhra Pradesh లో ఉన్న Abkari Act లో గాని ఎప్పుడో మన Constitution కు ముందు తయారు చేసిన Act అది. అందులో తెలంగాకు సంబంధించిన Acts 1904, 1906 లో తయారుచేసిన Acts. అందువల్ల, Andhra Pradesh Abkari Act కూడా, old Act కూడా, 1886 లో తయారుచేసిన Act, చాలా పురాతనముది కాబట్టి దానిని సవరించవలసిన అవసరం ఉన్నదని నూతనంగా ఈ విధంగా తీసుకురావడం సంభవించింది. అంతేకాకుండా, ఈ మధ్య High Court లో కొన్ని కొన్ని సందర్భాలలో ఈ Act కు సంబంధించిన దావాలు వేసినప్పుడు, వారు కూడా ఇది pre-constitution Act కాబట్టి దానిని తప్పకుండా సవరించాలి అని వారు కూడా సలహా ఇచ్చినారు. దానిని కూడా దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమము చేశాము. దీంట్లో పెద్దగా contravercial subject ఏమీ లేవు. మామూలుగా పూర్వము Abkari Act లో చిన్న చిన్న లోపాలు ఉంటే, వాటిని సరిదిద్దడానికి ప్రయత్నం మాత్రం చేయడం జరిగింది. ప్రత్యేకంగా ఈ రెండవ chapter లో ఇదివరకు మరి ఉద్యోగస్తులయొక్క designation ప్రత్యేకంగా దీంట్లో మనవి చేయకుండా మామూలుగా క్రింద చిన్న ఉద్యోగస్తులను appoint చేసే అధికారం ప్రభుత్వానికి, కమీషనరుకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కొత్తగా తీసుకు వచ్చిన Act లో ప్రత్యేకంగా వారి అర్హతలు define చేసి వారి పేర్లు ఏ విధంగా పెట్టాలని define చేసి, దాంట్లో Diputy Commisinoer కు, Inspector కు, Circle Inspector కు అనిచెప్పి ప్రత్యేకంగా define చేయడం అవసరం వచ్చి దానిని define చేయడం జరిగింది. తరువాత, ఇది వరకు పూర్వము Act లో Excise duty మాత్రమే వేయడానికి అవకాశం ఉన్నది తప్ప contribution duty వేసే అధికారం ఇదివరకు ప్రభుత్వానికి లేదు. నూతనంగా అది ఈ Act లో పెట్టినాము. Contiaventi dutyon అంటె మన States కు ఇతర States Excise duty తేడా ఉంటె, ఆ తేడాను సమన్వయం చేసి, ఆ తేడాను వసూలు చేసే

టటువంటి అధికారము ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఈ contravention duty కలదులో నూతనంగా ఉండడం మూలంగా ఇక్కడ వ్యాపారం చేసుకొనేటటువంటి వారు ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ దిగుమతి చేసుకొని ఎక్కువ ధరకు అమ్ముకుండా ఇక్కడ ఉన్న వారికి inconvence జరగకుండా ఉండేందుకు Excise duty లో ఇక్కడికి, అక్కడికి తేడా ఉన్నప్పుడు, ఇక్కడ ఎంత తక్కువ తేడా ఉంటుందో, ఆ తక్కువను మనకు కట్టే విధంగా మనము వసూలు చేస్తే, ఇక్కడ మన ఆంధ్రదేశంలో ఉన్నటువంటి వ్యాపారస్థులు కూడా నష్టపడకుండా ఉంటారని అన్యాయం జరగకుండా ఉంటుందనే ఉద్దేశంతోనే ఈ contravention duty కూడా దీంట్లో పెట్టడం జరిగింది. తరువాత ఇప్పుడు ఉన్న provisions లో permits ఇచ్చినప్పుడు, ఈ export import permits ఇచ్చినప్పుడు cancel చేసే అధికారం లేదు. ఇప్పుడు నూతనంగా పెట్టిన Act లో మరి ఈ export import కు ఇచ్చిన permits కు terms and conditions ఉన్నాయి. ఆ terms & conditions ను ఎవరైనా break చేస్తే ఆ licence ను cancel చేసే అధికారము ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. తరువాత కొన్ని కొన్ని సార్లు, ఇక్కడ నుంచి గాని లేకపోతే non-prohibition area నుంచి గాని, ఎక్కడ నుంచో వచ్చిన వాళ్లు ఇక్కడ permits తీసుకొని ఇంటివద్ద పెట్టుకొని త్రాగడానికి అవకాశం ఉన్నవారు ఎవరైనా ఈ liquors కు; drinks వారు permits తీసుకొని, ఆ drinks ను పెట్టుకొని, ఈ దేశం కాకుండా ఇంకొక దేశానికి పోయే పరిస్థితి వచ్చినప్పుడు అతను మరి ఆ drink ను, ఆ liquor కు ఏమి చేయాలి అనేస్థితి వచ్చినప్పుడు, ఇదివరకు Act లో దానిని జాగ్రత్తగా సమన్వయం చేసే అధికారం లేదు. అందువల్ల, దీంటో ఎవరైనా permit తీసుకొని అతను ఇక్కడనుంచి వెళ్లిపోయేటప్పుడు అతను ఇంకొక permit holder కు గాని లేకపోతే ఇంకొక shop అతనికి గాని అమ్మడానికి అవకాశం ఇచ్చాము. అట్లాగే hotels లో, clubs లో కూడా licence ఇచ్చినప్పుడు వారు ధైర్యంగా అమ్మడానికి వీలులేనటువంటి పరిస్థితి ఉండేది. ఇప్పుడు hotels లో, clubs లో licence తీసుకుంటె, అక్కడ ఈ drinks, foreign liquors అమ్మడానికి serve చేసే అధికారము దీంట్లో ఇవ్వబడింది. Particular గా ముఖ్యమైన clause దీంట్లో ఈ రోజు మీకు తెలును. అది molaces కు సంబంధించిన వ్యవహారం. ఇది చాలా ముఖ్యమైనది. molaces మాత్రం alcoholic based industries కు చాలా ముఖ్యావసరము అని తమకు తెలుసు, ప్రత్యేకంగా ఇప్పుడు వచ్చేటటువంటి Centre sponsered కానివ్వండి, State sponsered కానివ్వండి. Private industries ఏదైనా కూడా పెద్ద పెద్ద industries వచ్చినప్పటికి కూడా, alcoholic based industries ఎక్కువగా వస్తున్నాయి కూడా అందువల్ల ఈ alcohol కు raw material అయినటువంటి molaces కూడా జాగ్రత్తగా distribute చేయడానికి గాని, permits ఇచ్చే విషయంలో గాని, అదుపులో పెట్టే ఉద్దేశంతోనే ఈ Act లో పెట్టడం జరిగింది. తరువాత కొన్ని కొన్ని Acts ఉన్నాయి. childrens ను ఆడవాళ్లను కొన్నిచోట్ల employ చేసేటటువంటి అధికారం లేకుండా, కొన్ని కొన్ని industries లో దీంట్లో ఈ సారా

వస్తాయని పెట్టాము. First class Magistrate కు రెండు శిక్షలు కంటే వేయడానికి వీలులేదు. ఇప్పుడు ఎక్కువ శిక్షలు వేయడానికి అధికారం యివ్వబడింది. ఇంతకుముందు ఆక్టులో అపీల్సుకు అధికారంలేదు. ప్రతిదానికి అపీల్సు చేసుకోవచ్చును. ప్రతిఉద్యోగి చేసినవ్యవహారం వారిపై అప్పీలు పై ఉద్యోగికి చేసుకోవచ్చును. ఇది 64 వ క్లాజులో పెట్టాము-రివిజన్ ప్రభుత్వానికి పెట్టాము. క్రిందిలెవెల్‌లో జరిగిన వ్యవహారం న్యాయంజరగక పోతే ప్రభుత్వానికి రివిజన్ పెటీషన్ పెట్టుకునే అధికారం దీనిలో యివ్వబడింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: — డిస్ట్రిక్టు ఆఫీసర్సుకు యిచ్చిన పవర్సు explain చేయండి.

శ్రీ వి. సత్యనారాయణరావు:— Excise Superintendent, Deputy Commissioners, Commissioners కేసులు పరిష్కారము చేసేటప్పుడు న్యాయం జరుగకపోతే పైఅధికారులకు అప్పీలుచేసుకోవచ్చును. అయినప్పటికి న్యాయంజరుగలేదనుకుంటే ప్రభుత్వానికి. క్రింది ఉద్యోగులు యిచ్చినతీర్పుమీద రివిజనల్ అప్పీలు చేసుకోవచ్చును.

శ్రీ ఎ. మాధవరావు:— అయితే పక్షపాతంగా వ్యవహరించడం జరుగుతుంది

శ్రీ వి. సత్యనారాయణరావు :— అలాఎందుకు అనుకోవాలి ? దీనిలో ప్రతిదానికి రివిజన్ అధికారంయిచ్చాము, ఈచట్టంక్రింద defaulters ఉన్నప్పుడు వారిఆస్తులుfirst chargeగా, ప్రభుత్వంపెట్టుకొనడం, గవర్నమెంటుడ్యూస్ జాగ్రతగాRevenue Recov ry Act క్రిందవసూలుచేసేపద్ధతి దీనిలో పెట్టాము-ఇదివరకు ఆక్టులో complaints మీద కేసులు పెట్టే అధికారం లేదు ఇప్పుడు తప్పులు చేస్తే కేసులు పెట్టే అధికారం యిచ్చాము. ఈ బిల్లు బ్రహ్మాండమైన చర్చలు లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను-(inturrption)- రాఘవరెడ్డిగారు చెప్పింది క్లాజు 34 లో " Any person agrieved by an order passed by any officer,other than the Commissioner or Collector, under this Act, may within forty-five days from the date of communication of such order, appeal to the Deputy Commissioner."

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— ఇది వరకు ఆక్టులో అధికారం ఉన్నది గదా. ఇప్పుడు కొత్తగాయిచ్చిన అధికారం ఏమిటి ?

శ్రీ వి. సత్యనారాయణరావు :— ఇదివరకు ఉన్న ఆక్టులో ప్రతిదానికి రివిజన్ పెట్టుటకు అధికారం లేదు. క్రింది అధికారి మీద డెప్యూటీ కమిషనరుకు డిప్యూటీకమీషనరు ఉత్తర్వు మీద నష్టపడినవ్యక్తి కమీషనరుకు అపీలు చేసుకొనవచ్చును. దానిమీద గవర్నమెంటుకు రివిజన్‌కు పెట్టుకోవచ్చును. ఇది పూర్వం లేదు. ఈ బిల్లును అందరూ అంగీకరించాలని పాస్ చేయాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఈ బిల్లు [illegible] ఇప్పుడు [illegible] త్రాలు [illegible] ఉండాలి [illegible] లేక [illegible] అయినా ఉండాలి. ఈ రోజు [illegible] పరిస్థితిలో ఉన్నాము. కాబట్టి మంచి [illegible] ఉన్నాము [illegible] దోవలో పెట్టడానికి యీ అవకాశం [illegible] కాన్నాము—[illegible] దానికి ప్రత్యామ్నాయంగా [illegible] చేయడానికి యిది తెస్తున్నాము అంటున్నారు. [illegible] పాట్లు ఉండి ప్రజలకు నష్టం [illegible], social condition [illegible] ఉంటే అలాంటివి రద్దు చేసుకొని మంచిస్థితి [illegible] దానికి ఆవకాశం ఉంటుంది. దీనిలో అది లేదు [illegible] ఉన్న ప్రభుత్వానికి ఏ విధంగా డబ్బురావాలి. అధికారాలు [illegible] చేసుకోవాలి. [illegible] సంబంధం లేకుండ డైరెక్టుగా ఉద్యోగాలు [illegible] అవకాశం [illegible], ఎక్కువ సిబ్బందని తీసుకోవడానికి, ఎక్కువ డబ్బు రాబట్టుకోవడానికి [illegible] దీనివల్ల న్యాయం ధర్మం ఏ మాత్రం పాటించవలెలేదని [illegible] చేయాల్సి ఉంటుంది. ఈ బిల్లు తెలంగాణాకు ఒక దానికే వర్తింపచేస్తాము. తరువాత గవర్నమెంటుకు తోచినప్పుడు తక్కిన ప్రాంతాలలో [illegible] అన్నారు. తెలంగాణా ప్రాంతానికి అన్వయింప జేస్తామని [illegible] establishment మీద కావలసినంత expenditure చేయడానికి అవకాశం ఉన్నది. మేము కావలసినంత rates పెంచాము కాబట్టి ఎక్కువ పరిమాణం వస్తుంది. క్రమబద్ధము చేస్తాము అనేటప్పుడు తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన తెలంగాణ రీజనల్ కమిటితో లేక తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన associations తో సంప్రదించి యిది ఏదైనా తీసుకువచ్చారా అంటే అలాంటి దేమి లేదు. Sale tax bill తెచ్చేటప్పుడు దానికి సంబంధించిన associations వారి representations విన్నారు. Public నుంచి విన్న తరువాత అలాంటి బిల్లు తేవడానికి [illegible]కున్నారు. అది ఒక్కటే కాదు Hyderabad Tenancy Agriculture Lands Bill తీసుకువచ్చేటప్పుడు Agriculture Reforms Cammittee ఏవైతే సూత్రాలు చెప్పి ఉన్నారో ఏవైతే ప్రజలకు అనుకూలంగా ఉన్నాయి అన్నారో అలాంటివన్నీ దానిలో పొందుపరచడం జరిగింది కాని యిప్పుడు తీసుకువచ్చిన బిల్లు ఎవరికి ఏమి సంబంధం లేకుండా గవర్నమెంటువారే నేరుగా ఒక బిల్లుగా తీసుకురావడం అంటే అది నిజంగా ప్రజాస్వామికానికి విరుద్ధం అని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు తేచ్చే ముందు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన రీజనల్ కమిటిని, తెలంగాణా ప్రాంతంలో కావలసినన్ని certified associations ఉన్నాయి దీనివల్ల [illegible],నష్టంపడుతూవుండేవి వారినైనా ఆలోచించి చేసినట్లయితే చాల బాగా ఉండేది. ఇక్కడ సర్వోదయ సంఘాలు లాంటి సంఘాలు ఉన్నాయి. వారితోనైనా ఆలోచన చేసినట్లయితే బాగా ఉండేది. అలాంటిదికూడ చేయలేదని మనవి చేస్తున్నాను అసలు ఈ బిల్లే చాల చిత్రంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. దేశంలో ఎక్కడైనా రాష్ట్రాలలో చూస్తే అన్ని ప్రాంతాలలో uniformity గా ఒక చట్టమే అమలు జరుగుతున్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో మాదిరి కాకుండా ఆంధ్రలో ఒక విధంగా తెలంగాణాలో ఒకవిధంగా చట్టం అమలు జరపడంలో యిలాంటి ప్రాంతీయ

విచక్షణ అనేది చూపిస్తూ ఉంటే యిది ఎంతవరకు న్యాయం అనే విషయాన్ని కూడ ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. ఈ Prohibition Act తెలంగాణాకు తప్పితే ఆంధ్రకు అన్వయించేటటువంటిది కాదు. తరువాతఎప్పుడో ఆలోచిస్తాము అన్నారు ఈ బిల్లులోని సెక్షన్ 3, 5, 6, 7 ద్వారా కావలసినంత సిబ్బందిని ఏర్పరచుకుంటున్నారు; పెద్దపెద్ద posts చిన్నవి కూడ కాదని మనవి చేస్తున్నాను. మంత్రిగారు కనికరించి క్రొత్తగా వేయడంలేదు. Ex-Officio గా అక్కడ Board యింకెవరినో member ను పెట్టుకొని మేము ఏదైనా చేస్తాము అని చెప్పి ఉన్నట్లయితే కొంత అయినా మాకు తృప్తి ఉండేది. వందలు వేల కొలది ఉద్యోగులను retrench చేస్తూ గజిటెడ్ ఆఫీసర్సు జోలికి పోకుండా, వారికి సంబంధించిన వారిని తగ్గించకుండా గజిటెడ్ ఆఫీసర్సుకు సంబంధించి పెద్ద పెద్ద posts మేము యిష్టం వచ్చినట్లు అన్నీ create చేసుకుంటాము. ఆ create చేసుకొనేవి కూడ Service Commission జోలి ఎత్తుకోకుండా చేస్తాము అనే పద్ధతిలో నడుస్తూ ఉండేటప్పుడు ఈ 4 సెక్షన్స్ ద్వారా ఎంత ఖర్చు అయ్యేది కూడ తెలియదు అంటున్నారు. Devisions, circles ఏర్పాటు చేశారు. వాటి ద్వారా వేసేటటువంటి అధికారుల యొక్క లెక్క చూస్తే వారికి ఎంత ఖర్చు అయ్యేది న్యాయంగా తెలిసి ఉండవలె, ఇంత ఖర్చు అయ్యేటటువంటి విషయం అని యిప్పుడు తెలపడానికి వీలులేదు అంటున్నారు అంటే గవర్నమెంటుకే ఎంతమంది ఉద్యోగులను వేస్తాము, ఏజీతం మీద వేస్తాము అనేది కూడ నిర్ణయం కాలేదు. అసలు వాళ్ళకే అనుమానంగా ఉన్నది. 21 సెక్షన్ ప్రకారం rates పెంచినాము అన్నారు. కావలసినంత rate అది maximum అన్నారు మంత్రిగారు యిప్పుడు తెలవిస్తూ మీరు పొరపాటుపడకండి. మాగ్జిమమేగాని అంతవరకు మేము వేస్తామని లేదు అన్నారు. మేము మనవి చేశాము. గవర్నమెంటు చెప్పేటటువంటి మాట ఎప్పుడైనా సరే ఖచ్చితంగా నీతిగా ఆ మాటమీద నిలబడింది అని చూస్తే, ఈ మధ్య bus fares పెంచినారు. Motor Vnhicles tax ఒక్కటే తార్కాణం. 100% ఎందుకు పెట్టుకున్నారు అంటే 100 % అని ఒక గీత గీసుకున్నాము అక్కడిదాకా పోము. కొద్దిగా 40 %, 50 % పెడతాము అన్నారు. అసెంబ్లీ యిక్కడ 27 వ తారీఖున అయ్యేలోపల 26 వ తారీఖునే 100 కి 100 అని notification యిచ్చారు. అందువల్ల గవర్నమెంటువారు ఏదైనా చెపుతున్నారు అంటే అది నిజంగా నమ్మవలసినటువంటి విషయం కాదు, ఇది maximum అంటే ఎంతవరకు గుంజడానికి వీలుఉన్నదో, వారిదగ్గర ఎంతవరకు పిండడానికి వీలు ఉన్నదో ఆలోచన చేసి ఎప్పుడో నిర్ణయించుకొని పైకి మటుకు ఈ మాటలు మా కళ్ళ నీళ్ళు తుడవడం కోసం చెప్పడం తప్పితే అది నిజంగా నమ్మడానికి వీలు లేనటువంటి విషయమని మనవి చేస్తున్నాను. Fundamental సూత్రాలకే విరుద్ధంగా ఉన్నది. 21 (3) వ సెక్షన్ ప్రకారం అక్కడ ఏదైనా ప్రజాశాంతికి భంగం కలిగితే యింకా యితర తీవ్రమైన పరిస్థితులు ఏర్పడితే ఆ shop close చేయమని అధికారులకు ఉత్తరువు యిచ్చే అధికారం ఉన్నది అన్నారు ఒక వేళ ఉంటేగాని దానికి సంవత్సరం సంవత్సరం time

యిస్తే ఆ licence time extend చేయడానికి గాని, లేక, వారికి ఏదైనా compensation యిచ్చే విషయం గాని ధర్మం ప్రకారం శాస్త్ర ప్రకారం ఉండవలె గదా మీరు పెట్టినటువంటి చట్టాల ప్రకారమే అలాంటి దేమి లేదు. వాళ్ళ contractor కాకుండా, వాళ్ళ మనిషి కాకుండా ఒక shop licence తీసుకొని ఎక్కడైనా ఉండడం తటస్థ పడితే వాడిని మూయించడానికి ఒక అధికారిని పంపించి, ఏమయ్యా, యిక్కడ ప్రజాశాంతికి భంగం ఉన్నది. లేకపోతే యిక్కడ ఏదో తిట్టు కుంటున్నారు లేదా వాళ్ళ పోట్లాటవచ్చినది కాబట్టి public peace అనే పేరుతో close చేయవయ్యా అని యితరుల వాడికి లాభం కలుగ చేయడం కొరకు అధికారం తీసుకోడానికి వీలు ఉండేటటువంటి section గాని వేసే గాదని మనవి చేస్తున్నాను. సాధారణంగా భారత దేశంలో ఎవరైనా అధికారులు వచ్చినా యితరులు వచ్చినా అతిథి అభ్యాగతి అనే మర్యాద ఉన్నది. దీనిలో విధిగా ఒక సెక్షన్ పెట్టారు. 29 వ సెక్షన్ ప్రకారం ఎవరైనా అధికారి అక్కడ తనిఖీ చేయడానికి గాని, యింకేమిటికైనా పోతే వాడికి అన్ని వసతులు కల్పించాలి. తరువాత డబ్బు యిస్తాము అని ప్రతివాడు, ఉద్యోగస్థుడు డబ్బు యిస్తామునే చెప్పే. Bill అంటాడు. 50 రూపాయలు ఖర్చుపెడితే రు. 1¼ కు బిల్ యిస్తాడు. ఏమి సరిపోతుంది? ఇలాంటివి పెడితే యింకో చిక్కు ఉన్నది. కల్లు సారాయి అంగళ్ళ దగ్గర, మత్తు పదార్థాల దగ్గర ఉద్యోగస్థులకు యిది అవకాశం కలిగించడం ఆయన అసలే మత్తులో ఉంటాడు, నేను చెప్పకూడదు. నా సోదరీమణులు ఉన్నారు. యింకా యితరత్రా కూడ గందరగోళం చేయడానికి దారి తీస్తుంది. అక్కడనే మత్తులో ఉండేటటువంటి ఆ area లోనే ఆయనకు అన్ని వసతులు చూపబడును అనే పద్ధతి పెట్టినట్లయితే యిది చాల ఘోరం. అన్యాయం ఉద్యోగస్థుడుగా వచ్చినటువంటి ఆయన యింకెక్కడైనా ఉండలేడా? సత్రం ఉండదా? గ్రామాధికారి లేడా? త్రాగడం check చేయడానికి వచ్చినాయన త్రాగే ఆయన దగ్గరకు పోయి అక్కడనే మంచం వేసుకొని పండుకొంటాను అంటే యిది చాల ఘోరంగా ఉంటుంది. ఇది న్యాయమైన విషయం కాదని మనవి చేస్తున్నాను. మంత్రిగారే చెప్పారు. ఎవరైనా నారే లైసెన్సులు తీసుకొన్న వాళ్ళుగాని, సంఘాలుగాని, వారివద్గర యితరత్రా పని చేసేటటువంటి వారు తప్పులు చేస్తే ఈ చట్టానికి వ్యతిరేకమైన విధంగా ప్రయత్నం చేస్తే అసలువాడిని శిక్షించే అధికారం మేము పెట్టుకున్నాము అన్నారు. ఇది చాల బాగా ఉన్నది. 10 రూపాయలు, 20 రూపాయలు నౌకరీకి చేరినవాడు వాడి తెలివితక్కువవల్లనో, వాడు మైకంలో ఉండో లేక యింకేదైనా గాని వాడు తప్పు చేస్తే వాడితప్పుకు వీడిని శిక్షించడం, లోగడ మేక పిల్ల తోడేలు కథ, నీవు కాదు నీళ్ళు కెలికింది మీ అమ్మ అనేపద్ధతిలో ఉన్నది. గవర్నమెంటువారి legal department వారు ఏ విధంగా సలహాలు యిస్తున్నారో, ఈ సూత్రాలు ఏ విధంగా పొందు పరుస్తున్నారో అర్థం కాకుండా ఉన్నది. చాల అన్యాయమైన సెక్షన్ అని మనవిచేస్తున్నాను. పిల్లకాయలు, కుష్ఠు రోగులు, తక్కినటువంటి వారు ఎవరూ యిలాంటి వాటిలో పని చేయడానికి, నౌకరిలో పెట్టడానికి వీలులేకుండా చేస్తాము అన్నారు. అది మంచిదే అనుకోండి, దానితోపాటు ఆడవారు యిలాంటి వ్యాపారాలకు

రాకుండా చేస్తామని, లేకపోతే ఆడవారికి లైసెన్సులు యివ్వకూడదనే పద్ధతి కూడ బాగుంటుందేమో ఆలోచన చేయమని నేను మనవిచేస్తున్నాను. 52 (1) Section ప్రకారం. గంజాయి నల్లమందు యిలాంటివి భూములలోగాని యిండ్లలో గాని జరుగుతూ ఉంటే మేము ఫలానా వాళ్ళందరి మీద, public మీద కావలసినంత responsibility పెట్టినాము అన్నారు. ఒక ఆసామికి 100 ఎకరాల బీడు ఉంటుంది వీడికి తెలియకుండా ఆ బీడులో ఒక ప్రక్కన 4 గంజాయి చెట్లు దొంగతనంగా పెంచుకొని మంచి చెడ్డ చేస్తేనో, లేక యితరత్రాయింకేదో చేస్తేనో, యిది మన punstive police మాదిరి, అది ఉన్నట్లు తెలియనటు వంటి వారిని శిక్షించి చెప్పేటటువంటి బాధ్యత నీకు ఉన్నది. నివు చేయాలి అనే పరిస్థితులో పెట్టినట్లయితే ఇంతకంటె అన్యాయమైన అసెక్షన్ లేదని నేను మనవిచేస్తున్నాను. తప్పు చేసినవారిని పట్టుకొని శిక్షించాలి. అంతేగాని, గ్రామాలలో యివాళ వున్న పార్టీలను దృష్టిలో పెట్టుకుని చూస్తే, ఏమి జరిగినా జరగడానికి అవకాశ మున్నది. నల్లమందు గుండు తీసుకుపోయి ఒకతని చూరులో దాచి, మెదలకుండా కూర్చుని, చివరకు నీ యింటిలో యిది దొరికింది కాబట్టి దీని బాధ్యత అంతానీదే అనే పద్ధతిలో మనుషులను యిరికించడం జరుగుతుంది. ఇది చాలా అన్యాయమైన విషయమని మనవి జేస్తున్నాను.

ఇంక, సెక్షన్-70 ప్రకారం ఎక్కువ అధికారాలు యిచ్చాము అన్నారు. కమిషనర్స్‌కు, డెప్యూటీ కమిషనర్స్‌కు చాలా విపరీతంగా అధికారాలు యిచ్చారు. వెయ్యినుంచి అయిదు వేలవరకూ పెనాల్టీస్ అన్నారు. ఇంత వరకూ ఎన్ని కేసులు పట్టుకున్నారు? నీకు నేను యింత యిస్తాను, అనేరకంగా బేరం ఆడుకుని వారికి సంబంధించి యిద్దరు ముగ్గురిని పంపించి ఏరుకోవడమే తప్ప సూత్రాన్ని అనుసరించి, న్యాయంగా, సక్రమంగా చేద్దామనే పద్ధతే ఇక్కడ మృగ్యమని మనవి జేస్తున్నాను. నేను ఒక విషయం చెబుతాను. ఈ గుడుంబా దొంగ వ్యాపారం గురించి, గవర్నమెంటుకు అంతా తెలుసు; ఉద్యోగులకు తెలుసు, అందరికీ తెలుసు, అంతా భాగస్థులుగాయిది జరిగిపోతున్నది. లేకపోతే వేలూ, లక్షలూ వీరికి ఎక్కడ నుంచి వస్తాయి? రావడానికి అస్కారమే లేదు. అధికారులు కూడా ఫలానా సెంటర్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తే పదివేలు యిస్తామనీ, పదిహేను వేలు యిస్తామనీ ముందుకు వస్తారు. ఈ విధంగా ట్రాన్స్‌ఫర్స్‌కు కూడా కోటా సిస్టమ్ ఏర్పడింది. ఎందుకంటే—20 వేలు యిచ్చి ట్రాన్స్‌ఫర్ పొందితే 50 వేలు ఒక సంవత్సరంలో సంపాదిస్తాడక్కడ. ఇది చాలా అక్రమంగా జరుగుతున్న విషయం. ఉద్యోగులు చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ వుంటే-వారి విషయంలో చర్య తీసుకోవడానికి వీలులేదు అంటున్నారు. కోర్టుకు పోవడానికి అవకాశం లేదంటున్నారు. ఇదొక విపరీతమైన పరిస్థితిగా ఏర్పడింది యిక్కడ. "కోర్టుకు మాత్రం పోవద్దు; ఏదయినా వుంటే నాతో చెప్పుకో, మా డిపార్టుమెంటుకు చెప్పు" అనే ఆర్గ్యుమెంటు. మంత్రిగారికి చెప్పుకుంటే ఏమి చెయ్యగలరు? డిపార్టుమెంటుకు చెప్పుకుంటే ఏమైనా జరుగుతుందా? న్యాయం జరుగుతుందని ఆశించేది కోర్టేగదా, వారిపై కోర్టుకు వెళ్ళడానికి ఎందుకు అవకాశం కలిగించకూడదు? వారు చాలా అన్యాయంగా, అక్రమంగా, అవినీతిపరులై

పనులుచేస్తూవుంటే వారిపై అన్యాయాలను ఆపడానికి, వారిపై కోర్టుకు వెళ్ళడానికి అవకాశం లేదనడం అన్యాయమని నేను మనవిచేస్తున్నాను.

ఇంక, చెట్ల విషయంలో, "మేము గీతకు ఎలవ్ చేయము" అని అంటే వారు ముందుగా పర్మిషన్ పొందాలి అన్నారు. లేకపోతే ఆయన లోలోపల ఏదో చేసుకుంటూ వుంటాడట. ప్రతివారూ గవర్నమెంటును, ఉద్యోగులను అనుమానించ వద్దు అంటారు. మరి సామాన్య రైతును మీరు ఎందుకు అనుమానిస్తున్నారు ? ఆయన యీ చెట్లపై అవినీతిగా వ్యాపారం పెట్టుకుని, కుంభకోణం చేసి, అక్రమంగా సంపాదిస్తాడు అనే అనుమానం ఎందుకని మీకు కలగాలి ? 'నువ్వు పర్మిషన్ తీసుకోవాలి' అంటే ఇంక ఫండమెంటల్ రైట్స్ ఎక్కడ వున్నట్లు ? ఇది చాలా అన్యాయమైన విషయం అదేవిధంగా లైసెన్సెస్ యిచ్చే అధికారంగాని, కాన్సిల్ చేసే అధికారం యీ అధికారులకు ఇవ్వడం విపరీతమైన అధికారాలు వారికి యివ్వడం అవుతుందనేది గమనించాలని మనవిచేస్తున్నాను. ఇవాళ మనం యిచ్చే లైసెన్సెస్, పర్మిషన్స్ ఎవరు సంపాదిస్తున్నారనేదికూడా గమనించాలని కోరుతున్నాను. ఇంక బార్స్ పర్పాటుచేస్తే ఓపెన్‌గా త్రాగవచ్చు; అక్కడ త్రాగడానికి లైసెన్స్ అన్నారు. రాష్ట్రమంతటా, అన్ని ప్రాంతాలలోనూ, ఇదే పద్ధతి ఎందుకు అమలుజరపరు? అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. రెండుచట్టాలను క్రోడీకరిస్తున్నప్పుడు తద్వార తెలంగాణాలో కొత్తపద్ధతులను సృష్టిస్తున్నప్పుడు, ప్రజల అభిప్రాయమేమిటో తెలుసుకునే ప్రయత్నం చేయడం అవసరం. కనీసం తెలంగాణా రీజినల్ కమిటీకైనా పంపించి, ప్రజల అభిప్రాయం ఎలా వున్నదో వారిద్వారా అయినా తెలుసుకోవడానికి ప్రయత్నించడం అవసరం. లేకపోతే చాలా ప్రమాదం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ విషయాలన్నింటినీ తక్షణమే దృష్టిలోకి తీసుకోవాలని మనవిచేస్తూ, యీ అవకాశము యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, చాలా ముఖ్యమైన ఎక్సైజ్ బిల్లును మంత్రిగారు ప్రవేశపెట్టారు. దాదాపు 76 సెక్షన్స్‌తో, పది ఛాప్టర్స్‌తో చాలా ముఖ్యమైన చట్టం కాబోయేదానిని బిల్లురూపంలో ప్రవేశపెట్టి దీనిని ఆమోదించవలసినదిగా మంత్రిగారు కోరుతున్నారు. నిజానికి, వారు చెప్పినట్లుగా, యిందులో కొత్త విషయమేమీ లేదు 50, 60 సంవత్సరాల క్రిందట హైదరాబాదులో, 1317 ఫసలీలో చేసిన చట్టమేనప్పు. అప్పుడు వచ్చిన సవరణే తప్ప యిది యింకేమీ కాదు. ప్రత్యేకించి యిందులో మార్పులు యేమీ లేవు. ఇంక, యీ మత్తుపదార్థాలను తయారుచేసేటప్పుడు, తయారు చేసినతరువాత రవాణా చేసేటప్పుడు, రవాణా చేసినతరువాత, ఉపయోగించేటప్పుడు జరిగే అవకతవకలను దృష్టిలో పెట్టుకుని యీ బిల్లు తీసుకురావడం విషయంలో ఎవరికీ అభిప్రాయభేదం లేదు. కాకపోతే అధికారాలు ఎన్ని యిస్తున్నాం, అవి ఎట్లా ఉపయోగపడుతున్నాయనేది అనుభవంద్వారా మాని పెంచవచ్చు, లేక సరి చేసుకోవచ్చు, లేక అప్పిలేట్ పవర్స్ పెంచవచ్చు. అందులో నాకు అభ్యంతరమేమీ లేదు. కాని ఇవాళ, ఇన్ని సంవత్సరాల అనుభవం తరువాత, ఆంధ్రదేశములో ప్రొహిబిషన్ చట్టం అమలుజరిగిన అనుభవం దృష్ట్యా, తెలంగాణాలో

యీ చట్టాన్ని అమలుజరిపే తీరుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని మార్పులు తన విధానంలోనే చేయవలసిన అవసరమున్నదని చెబుతున్నాను. బిల్లులో వాటిని పొందుపరచి, కొత్తపద్ధతిలో కొత్త బాక్ గ్రౌండ్ తో దీనిని తయారు చేయవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను కాని, ప్రభుత్వం అట్లా తయారుచేయడానికి తయారుగా లేదు. ఈనాడు సామాన్య ప్రజలు, అన్ని ప్రాంతాలలోనూ, కల్లు త్రాగడమనేది ఒక సర్వసాధారణమైపోయింది; ఒక అనివార్యమైన జీవితభాగంగా అయిపోయింది. ఇది ఒక అవసరంగా త్రాగుతారు. ఇది వాస్తవం. సామాన్య ప్రజానీకాన్ని యిప్పటికంటే ఉన్నతమైన స్థాయిలో తమ జీవితం గడుపుకోగలిగిన స్థాయికి తీసుకువెళ్ళినప్పుడు వారు కల్లు త్రాగడం మానుకుంటారు. ఇంకా ఉన్నతమైన పదార్థాలు కొనుక్కుంటారు. సాంఘికంగా చైతన్యవంతమైన పరిణామం వస్తేతప్ప యిది సాధ్యమయ్యేది కాదు. సిద్ధాంత చర్చలతోనూ, ప్రభుత్వ ఆర్డర్సుతోనూ సాధ్యమయ్యేది కాదు కోటానుకోట్ల ప్రజలు యీనాడు కల్లు త్రాగుతున్నారు. ఇది వారి జీవితములో ఒక అనివార్యంగా తయారైనది. ప్రొద్దస్తమానము పని చేసి, శ్రమ తరువాత, సాయంత్రము ఒక అర్థరూపాయి కల్లు త్రాగడము విశ్రాంతిలో ఒక భాగమయిపోయింది ఇది వాస్తవం. ఇది యింత అనివార్యముగా వున్నప్పుడు, లక్షలు, కోట్లాది జనం ఏవిధముగానయినాసరే సంపాదించి త్రాగుతున్నప్పుడు, వారికి సరియైన కల్లు సప్లయ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపై వున్నది. ఆ బాధ్యతను విస్మరిస్తున్నామా, నెరవేస్తున్నామా ? దానికి సంబంధించిన అనుభవాలు తెలంగాణాలో గత కొలది సంవత్సరాలుగా ఏమిటి ? వెనుకటి సామ్రాజ్యవాదుల కాలంలోనో లేక హైదరాబాదు నియంతల పాలనలోనో ఏ చట్టాలు చేసినా బొక్కసానికిడబ్బు సంపాదించుకోవాలనే ఉద్దేశం తప్ప, వసూలుచేయడానికి సిబ్బంది, బకాయిలు వసూలు చేయడానికి రెవిన్యూ రికవరీ ఆక్టు ప్రకారం చేస్తామనే ఆలోచనలుతప్ప మరొకటిలేదు. ఇప్పుడు జనసామాన్యానికి యీ కల్లు సప్లయిచేసే పద్ధతిలో జరుగుతున్న అవకతవకలు ఏమిటి ? చిన్నచిన్న యూనిట్స్ గా వున్నచోట్ల గ్రామాలలో గీత పారిశ్రామికులు ఆతమలో పాడుకున్నచోట్ల తప్ప పెద్ద పట్టణాలలోగాని, గ్రూపులుగా వున్న గ్రామాలలోగాని కల్లుమాత్రం అమ్మడం లేదనేవిషయం మనంమరచిపోకూడదు. వారికి కొన్ని వందల చెట్లు యివ్వవచ్చుగాక, 300-400 చెట్లుమాత్రం గీసి కొంతమాత్రమే కల్లు తయారుచేసి, దానిఆధారంగా చేసుకొని క్లోరోఫారం, శాక్రిన్, ఇంకా అనేక మత్తుపదార్థాలు, కెమికల్స్ కలిపి పదిశాతం అసలు కల్లు వుంటే 90 % కృత్రిమంగా తయారుచేసిన ద్రవాలు కలిపి విశాలమైన కుండీలు, బట్టీలు పెట్టి లారీలలో ట్రాన్స్పోర్టు చేసి 20 వేల జనాభాకు, 30 వేల జనాభాకు, 50 వేల జనాభాకు కంట్రాక్టరు సప్లయి చేస్తున్నాడు. దీనివెనుకే [illegible] ఒక యూనిటుతో ఆక్షనుతో 5 వేల రెంటల్స్ వచ్చేది. [illegible] దేశంలో ప్రజలలో బ్రహ్మాండమైన ఆస్తి [illegible] నికి సంపాదిస్తున్నారు, ఆదాయం [illegible] నిదర్శనం, మన అభివృద్ధి

అవుతున్నాము అనుకోవచ్చు. 5 వేల రూపాయలు రెంటల్స్ యిచ్చే ఒక ప్రాంతములో రెండవ సంవత్సరం పదివేలయింది. మూడవ సంవత్సరం ఇరవై వేలయింది. అది ఆ మాత్రంగా 50 వేలయ్యి, ఇప్పుడు లక్ష రూపాయల రెంటల్స్ వస్తున్నవి. చెట్లు మాత్రం అవే. పది గ్రామాలు ఒక యూనిట్‌గా వున్నప్పుడు పదిమంది గీత కార్మికులు వుంటే పదివేల రూపాయల రెంటల్స్ వున్నప్పుడు వారికి చేతినిండా పనిదొరికేది. ఈనాడు పదివేలాల లక్ష రూపాయలయింది కాని పదిఏందల మంది కార్మికులకు ఉద్యోగం దొరకడంలేదు. ఒకటి రెండు వందలమందికి తప్ప ఎక్కువ మందికి ఉద్యోగంలేదు. కంట్రాక్టరు అంటాడు-నాకు వీరి శ్రమఎందుకు, వీరికి జీతాలు ఎందుకు, ఒకటి రెండువందల మంది కార్మికులతో రెండు గ్రామాలలోని చెట్లు గీయించు కల్లు తెప్పించికొనుకుంటాను, దానినే మల్టిప్లయిచేసి పదిరెట్లు కల్లుగా తయారుచేసి అమ్ముతున్నాను, డబ్బు సంపాదించుతున్నాను, ప్రభుత్వానికి డబ్బు కట్టుతున్నాను అంటాడు. అది సర్వసాధారణ విషయమైపోయింది దీనివల్ల త్రాగుడుకు అలవాటుపడ్డ పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలు త్రాగక తప్పదు కాబట్టి దానినే త్రాగి ఆరోగ్యాలు కోల్పోతున్నారు. కండ్లకు పుసులుపట్టి, మొఖాలు వాచి, కాళ్లు లేవలేకుండా శీపులు పుట్టి అనారోగ్యానికి గురై, నాశనమైపోతున్నారు. దీనికి బాధ్యత ఎవరిది? ఈ నాడు యీ బిల్లును ప్రతిపాదిస్తున్న వెనిగళ్ల సత్యనారాయణ రావు గారిదే బాధ్యత అంటే వారికి కోపం వస్తుందా? మనకు హృదయం వుండకూడదా? ఈ విధంగా ఆచరణలో పెట్టినప్పుడు మన ఉద్యోగస్థులు ఏమి చేస్తున్నారనే విషయం గమనించకూడదా? ఎడల్టరేషను కంట్రోలు చేయలేక పోతున్నారెందువల్ల? అధికారులకు మాత్రం పవర్సు యిస్తున్నారు. ఇలాంటి సందర్భాలలో పవర్సు వుండవలసిందే కాని యీ అధికారులు ఎక్కడైనా చరిత్రలో చూచినా, ప్రజల ఆరోగ్యాలు కాపాడి. ప్రజలనుంచి రావలసిన డబ్బు గవర్నమెంటుకు చెల్లించేటట్లు చేస్తున్నారా? ఇందులో చాల పెనాల్టీ సెక్షన్సు వున్నాయి దుకాణంలో ఇది జరిగిందని. ఆ చెట్టు ముట్టావని అనవసరంగా ప్రికాషనరీ సెక్షన్సు అన్నిటినీ చేతులలో ఆయుధాలుగా పెట్టుకొని వ్యవహారాలు చేస్తుంటే, నిర్దాక్షిణ్యంగా వివక్షత లేకుండా వారిపైబడి డబ్బు సంపాదించు కోడానికి చూస్తున్నారు. లంచగొండితనానికి నిలయము, కేంద్రీకరణ వున్నది ఎక్సైజు డిపార్టుమెంటు అని, దాని నిజస్వరూపం చూడదలచుకుంటె ఎక్సైజు డిపార్టుమెంటు అని జనమంతా అనుకుంటున్నారు. వందలుకాదు, వేల వరకు వుంది. ప్రతి స్టేజిలోను, ప్రతి ఆఫీసరు దగ్గర కరప్షన వుంది. ఒకతను ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగంకోసం 25 వేల రూపాయలిస్తానని ప్రయత్నం చేశాను గాని విఫలమయ్యాను అంటున్నాడు. అంటే ఇంకొక 5 వేలో 10 వేలో యివ్వడానికి కూడ తయారుగా వున్నారన్న మాట. ఎక్సైజు సబిన్స్పెక్టరయితే, ఇన్‌స్పెక్టరుగా మారితే వందలు, వేలు, లక్షలుకూడ సంపాదించే అవకాశం వుండేది బహిరంగంగా తెలుస్తోంది. పవర్ అండ్ కరప్షన్. కరప్షన్ అండ్ పవర్ మ్యూచువల్‌గా ఒకదానికొకటి చెనవేసుకుపోయి యాబ్సల్యూట్ పవర్ కరప్ట్సు యాబ్సల్యూట్లీ అనే దానిని నిరూపిస్తున్నాయి. ఈ నాడు

దేశంలో నీతి నియమాలు లేకుండా, సాంఘిక భద్రత లేకుండా, ప్రజల ఆరోగ్యాన్ని బజారులలో పెట్టి నాశనం చేసే పరిస్థితికి కారకులెవ్వరు? ఎక్సైజు డిపార్టుమెంటు పరిపాలన, ఆ అధికారులలో వున్న అవినీతి. దానిని అరికట్టలేకపోతుంటే యీ చట్టాల ప్రయోజనం ఏమిటి? కరప్షను వున్నది. దానిని పూర్తిగా నిర్మూలన చేయలేకపోవచ్చుగాని కొంత నిర్మూలన చేయడానికైనా ప్రయత్నం చేస్తున్నారా? ఇంటాక్సికెంటు కాబట్టి, తత్సంబంధమైన దురలవాట్లు వస్తాయేమో అనుకుంటె తగ్గించడానికి బేసిక్‌గా పాలసీ మార్చుకుంటె కొంత ప్రయోజనం వుండేది గీతకార్మికులే తప్ప యీ వృత్తిని యింకెవ్వరూ చేయరు; ప్రభుత్వానికి దీనివల్ల వచ్చే డబ్బు తప్పకుండా వస్తుంది. తెలంగాణాలో 12 కోట్లు, 13 కోట్లు, 15 కోట్లు వస్తుంది. దానిని ఇంకా పెంచుకోవచ్చు ప్రతిగ్రామంలోను పంచాయతీలు ఏర్పాటు చేసినట్లుగా, పంచాయతి ఉద్యోగులనో, సమితి పరిపాలననో ఉపయోగించుకొని రెండు గ్రామాలను ఒక గ్రామంగా మార్చి వియబుల్ యూనిట్‌గా తప్పనిసరిగా గ్రామాలలో కో ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేసి వాటికి యీ బాధ్యతలు యిచ్చి ప్రతి సంవత్సరం పెంచాలనే పద్ధతి కాకుండా ఫిక్సెడ్ రేట్సు యిచ్చినట్లయితే వారు వ్యాపారం చేస్తారు. వారి ఉద్యోగంలో వారు సంపాదించుకొని బ్రతుకుతారు, జీవితాలను సుఖంగా వుంచుకుంటారు. చిన్న చిన్న యూనిట్స్ కాబట్టి అడల్టరేషనుకు ఎక్కువ అవకాశము వుండదు. మంచి కల్లు సప్లయి అవుతుంది, జనానికి ఉపయోగం వుంటుంది; ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది; కరప్షను తగ్గుతుంది. గీతపారిశ్రామికులే—ఆ పనిచేసే వారే కాస్తో, కూస్తో దోచుకుంటే దోచుకోనివ్వండి—కాని బహిరంగంగా జరిగే అన్యాయాలు, అక్రమాలు, పట్టపగ్గాలు లేకుండాసాగే లంచాల నిర్మూలన అవుతాయి. ప్రభుత్వం యీ పునాదులపైన కో-ఆపరేటివ్ సిస్టముకు యీ వ్యవహారం యిచ్చినట్లయితే గీతకార్మికులకు, సాధారణ ప్రజలకు మంచి కల్లు అందుబాటులో వుంటుంది. ప్రభుత్వం యీ విధంగా ఆలోచించినట్లయితే యీ బిల్లు యీ స్వరూపంలో వుండేది కాదు. అట్లా కాక వెనుకటి ఫక్కీలోనే పోవడంవల్ల అనేక అధికారాలు, శిక్షా చర్యలు, వాటి వెనుక దాగివున్న లంచగొండితనం, వాటి వెనుక దాగివున్న అధికారదాహం, వాటి వెనుక దాగివున్న రాజకీయాలు, వాటి వెనుక మురిగివున్న కాంగ్రెసు పార్టీ వీటి విషయాలు తెలుస్తున్నాయి. ఈ ఫార్ములా నుంచి ఎప్పుడైనా బయట పడుతామా? సత్యం తెలిసి, ధర్మం తెలిసి కంటితో యీ దరిద్రావస్థ చూస్తూ కూడ కనబడలేదన్నట్లుగా, మాకు సంబంధం లేదన్నట్లుగా యీ పరిపాలన ఎన్నాళ్ళు సాగుతుంది? ఎందుకు యీ దుర్మార్గం సాగనివ్వాలనే ప్రశ్న వేస్తూ దీనిని ఫండమెంటల్‌గా ఆలోచించమని, ఆంధ్ర ప్రాంతానికి కూడ విస్తరింపజేసి ఆంధ్ర తెలంగాణాలలో ఒకే పద్ధతిని ఏర్పాటుచేసి వాస్తవాన్ని వాస్తవంగా చూచి మంచి కల్లును సరసమైన ధరకు ఏలాంటి యిబ్బంది లేకుండా, అడల్టరేషను లేకుండా, అవినీతి లేకుండా ప్రజలకు అందుబాటు చేసి దేశాన్ని బాగు చేస్తారా? అనే ప్రశ్న మరోకసారి మంత్రిగారికి వేస్తూ, కేవలం దీనిని ఒక ఫైనాన్సు బిల్లుగానే కాకుండా, దేశంలో నీతినియమాలకు, ప్రజాస్వామ్యానికి మూలకందంగా వున్న

సమగ్రంగా తయారైంది కాబట్టి తిరిగి ఆలోచించాలని మరోసారి కోరుతూ, ఆ దృక్పథంతో త్వరలోనే బిల్లు తేవాలని, దీనిని ఉపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, రాజ్యాంగ శాసనం రాక పూర్వం ఉన్న నిరంకుశ చట్టాలను మార్చి డెమాక్రటిక్ పద్ధతులలో మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌కు వర్తించే intergrated bill గా దీనిని తెచ్చామని చెప్పారు. యీ బిల్లు అంతా వెదకిచూస్తే డెమాక్రసీ అనేది ఎక్కడా కనబడలేదు సరికదా రీజినియల్ కమిటీకి పంపడం కాని సెలక్టు కమిటీకి పంపడంకాని లేదు. ఆంధ్ర ఏరియాకు సంబంధించిన డ్రయినేజీ సెస్సు బిల్లును తెచ్చినపుడు అక్కడి రైతాంగాన్ని ఇతర సంఘాలను సంప్రదించాము అని చెప్పారు. ఆ మేరకు అయినా యీ బిల్లు విషయంలో గీత కార్మిక సంఘాలను సంప్రదించారా అంటే లేదనే చెప్పాలి. రీజినియల్ కమిటీకి కాని సెలక్టు కమిటీకి కాని పంపకుండా ఆదరాబాదరాగా పాస్ చేయించుకోవాలనే ఆదుర్దా ఇందులో కనబడుతోంది. శిక్షలు ఎక్కువ వేయాలని పెట్టామని మంత్రిగారు చెప్పారు, దీని వెనుక ఉన్న రహస్యం ఒకటి వుంది చెట్లకు ధర పెంచితే పెంచిన రేట్లను హైకోర్టు కొట్టివేసింది. దానినే మరొక రూపంలో పెట్టాలనే తహతహ, ఆవేదన ఈ బిల్లులో కనిపిస్తుంది, అంతే తప్ప ప్రజల సౌకర్యం చూడాలనేది ఏదీ ఈ బిల్లులో లేదని మనవి చేస్తున్నాను. హైకోర్టు తీర్పును అనులుజరిపే తీర్పులోనే ప్రజలపై ప్రభుత్వానికి ఎంత ఆవేదన ఉన్నదో అర్థం అవుతుంది చెట్టుల పన్ను పెంచి సంవత్సరం మొత్తానికి వసూలు చేసి కూర్చున్నారు వాపసు ఇవ్వాలని తీర్పు చెబితే ఇస్తామని వాగ్దానం చేసారు, చివరికి సైఅయినా ముదరా పెట్టుకుందామని అనుకుంటే కట్టకపోతే లైసెన్సులు జప్తు చేస్తామని చెప్పి అంతా కట్టించుకున్నారు. హైకోర్టు తీర్పుపై గౌరవం ఎంత ఉందో కనబడుతూనే ఉంది. కనీసం వేలాం వేయకుండా గీసేవాడికే చెట్టు అని ఏ క్లాజులోనైనా ఉందేమో అంటే ఎక్కడ వెదికినా కనబడదు శిక్షలు ఎక్కువ వేసే పద్ధతి, అధికారులకు పవర్స్ ఎక్కువ చేసే పద్ధతి ఇందులో కనబడుతోంది. అవినీతిని అరికట్టడానికి ఎక్కువ అధికారాలు కావాలి కదా అంటున్నారు. పోలీసు స్టేషన్‌లో ఉన్న in-charge officer కు కూడా అధికారం ఇచ్చారు. ఒకొక్కప్పుడు స్టేషన్ రైటర్ కూడా in-charge ఉంటాడు. ఇదివరకు ఉండే అధికారుల క్రింద ఎన్ని కేసులు పెట్టారు? హైదరాబాదు సిటీలో కాని మరే town లో కాని ఒకసారి కల్లు దుకాణాలవైపు వెళ్ళండి. అక్కడ ఉండే దానిలో కల్లు ఎంత పాలు, క్లోరోఫారం ఎంత పాలు, మిగతా మత్తు పదార్థాలు ఎన్ని పాళ్ళు ఉన్నాయో ఒక్క కేసు అయినా నమోదు చేసారా అని అడుగుతున్నాను. అటువంటప్పుడు ఇంకా ఎక్కువ అధికారం తీసుకోవడంవల్ల ఎక్కువ corruption తప్ప మరేమీ లేదు. ఇందులో ప్రజల ఆరోగ్యం కాపాడే ఉద్దేశం ఉందని ఎవరికీ విశ్వాసం లేదు. కానీ వాడికి, త్రాగేవాడికి సౌకర్యంగా కలిగించే విధంగా ఉంటే అర్థం చేసుకోవచ్చును. దానివల్ల త్రాగేవాడికి తాపేవాడికి ఇద్దరికీ భారమే. రు. 8 లు రేటు ఉండే దానిని రు. 11 లు చేసారు.

రు. 11 లు పనికి రాదని హైకోర్టు అంటే దానిని రు. 15 లు చేసారు. ఈత చెట్టుకు రు. 9 లు అంటే దానిని హైకోర్టు కొట్టి వేస్తే ఇప్పుడు రు. 10 లు చేసారు. అంతవరకు పోవచ్చును అన్నాము కాని ఎక్కడ పోయాము అంటున్నారు భూమి శిస్తు చట్టంలో precarious sources విషయం సౌకర్యం కలిగిస్తామని రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. కాని ఇప్పుడే వసూలు చేస్తున్నారు నల్గొండ జిల్లాలలో, రు. 10 లు లోపు శిస్తును కూడా వసూలు చేసారు ఇదేమి అన్యాయం అంటే మేము లెక్కలు తయారు చేయడానికి ఆలస్యం అవుతుంది కాబట్టి ముందు కట్టండి అంటున్నారు. ముందు ఈ సభ వారి సమ్మతి తీసుకుంటే ముందు చాలును అనే పద్ధతిగా ఉంటున్నది. ఈ పద్ధతిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము, ఆంధ్రలో ప్రొహిబిషన్ రద్దు చేయలేదు కాబట్టి ఇది రీజనియల్ కమిటీకి వెళ్లవలసిందే, తెలంగాణాకే వర్తించే చట్టం, అక్కడ ఏ వ్యతిరేకత వస్తుందో అనే భయంతో ఆంధ్ర ప్రదేశ్ మొత్తానికి వర్తిస్తుందనే నెపంతోమనీ బిల్లు అంటున్నారు. ఈ బిల్లు తెలంగాణా రీజనియల్ కమిటీకి పంపాలని గీత కార్మికుల సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—అధ్యక్షా, ఆదరాబదరాగా ఈ బిల్లును ప్రవేశపెట్టి తొందరగా ఒక్క రోజులోనే నిర్ణయాలు చేసుకోవాలని ప్రభుత్వం చేసే ప్రయత్నం చూస్తే నవ్వాలో, ఏడవాలో అర్థం కావడంలేదు. లంచగొండి తనంతో నిండిన ఈ Department ను నడిసించే పద్ధతి చూస్తే ప్రజల జీవితాలతో జూదం ఆడుతున్నారంటే అబద్ధంకాదు, ప్రొహిబిషన్ అనేది రాష్ట్రంలో ఉండాలా వద్దా అని తీవ్రంగా ఆలోచిస్తుండే సందర్భంలో ఈ excise శాఖ ఏ విధంగా నడుస్తోంది అనే దానిపై వాస్తవ విషయాలను గుర్తించే పరిస్థితి కనబడడంలేదు. ఇటువంటి పరిస్థితులు ప్రజాస్వామ్య దేశాలలో కాని నియంతృత్వ దేశాలలో కాని ఎక్కడైనా వచ్చినట్లతే అవినీతి, లంచగొండి తనం దేశంలో తాండవిస్తుంటే, అందుకు ప్రాలికమైన కారణాలను తెలుసుకోడానికి experts ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి, వారి రిపోర్టులు వచ్చినప్పటికి అమలు జరవడానికి ప్రయత్నాలు జరుగుతాయి. ఇరవై సంవత్సరాలైనా దేశంలో అబ్కారీ బిల్లు ద్వారానే కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉందని కనీసం ఇంగితజ్ఞానమైనా లేని మంత్రులు పెత్తనం చెలాయిస్తున్నారంటే కారణం ఈ శాఖయని నిక్కచ్చిగా చెబుతున్నాను. వాస్తవాల్ను విస్మరించి ఈ శాఖ క్రింద టెక్నికల్ పదజాలం ద్వారా అధికారాలు కేంద్రీకరించుకుని luxurious life పెంచడానికి చూడడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను, క్లాజ్ 18 లో leases ఇవ్వడం విషయం చెప్పారు. "The Government may, subject to such conditions as they may deem fit to impose, grant for a fixed period to any person, at any place a lease jointly or severally for the supply, manufacture or sale of any intoxicant." అన్నారు. ... అందులో ఈ విధంగా ఇవ్వాలంటూ ఈ Act లోనే statutory provision ఎందుకు laid down చేయరు ? మీవద్దనే ఎందుకు పెట్టుకుంటారు ? నిన్న మొన్నటి వరకు అప్పిరెడ్డి కేసు కనబడుతుంటే. మీ వద్దకు వస్తే

అబ్కారీ కంట్రాక్టు దొరుకుతుందనే పద్ధతిలోనే నడుస్తున్నది. కో-ఆపరేషన్ గురించి సోషలిజం గురించి ఎన్నో మాటలు చెబుతున్నారు గౌరవనీయులు చెప్పి Tappers Co-operative Societies పెట్టడానికి ఎందువల్ల ఆలోచించరని అడుగుతున్నాను. ఈ సంవత్సరంలో సొసైటీలు ఎన్ని? ఇంతవరకున్న సొసైటీలు యెన్ని? ఈ సంవత్సరం ఎన్ని తక్కువచేయబోతున్నారు? ఎన్ని ఎక్కువచేయబోతున్నారు చెప్పవలసినదిగా కోరుతున్నాను. ప్రతిసారి జనరలు ఎలక్షన్సు వచ్చే ముందు సొసైటీలను పెంచడం, తరువాత తగ్గించడం నాలుగైదు సంవత్సరాలు రెండు రెండు పెంచుతూ జనరలు ఎలక్షన్సు వచ్చేముందు యిష్టంవచ్చినట్లు సొసైటీలు ఇవ్వడం న్యాయంకాదు. ఈ సంవత్సరం ఎన్ని ఇన్‌క్రీజు చేస్తున్నారు? అదికూడా చెప్పవలసినదిగా కోరుతున్నాను. అంతేకాకుండా దీనిప్రకారంగా సెక్షను 21 సబుక్లాజు 2 లో "If any riot or any unlawful assembly is apprehended or occurs in vicinity of any such shop any Magistrate of the first or second class may, for reasons to be recorded in writing, require such shop to be kept closed for such reasonable period as he may think necessary" అన్నారు. మరి ఒకవేళ ఏదయినా కల్లు అంగడిలోగాని శాంతిభద్రతలకు ఎక్కడయినా భంగం వాటిల్లిన పరిస్థితులు ఉంటే బందు చేయించే అధికారం ప్రభుత్వానికి ఉంది. సబ్ యిన్స్‌పెక్టరు కోర్టు ద్వారా కార్యక్రమం చేయవచ్చును. అల్లరులు జరిగితే శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాని అన్ని పరిస్థితులలోను దుకాణం నాలుగురోజులు బందుచేయించితే నెలపొడుగునా 5 రోజులుగాని, 10 రోజులుగాని దుకాణాలు బందుచేయించితే ఆ నష్టం ఎవరు భరిస్తారు? దీనివల్ల కూలికి పనిచేసేవారు నష్టపోతున్నారు. జనరలుగా యీనాడు రాజకీయ ఇంటర్ఫియరెన్సుదృష్ట్యా రోజూ చేస్తున్నటువంటి ఆచరణదృష్ట్యా అక్కడ కోఆపరేటివు ఎలక్షన్సు జరిగినా పంచాయతీ కమిటీ ఎలక్షనువచ్చినా అక్కడ వారి శిష్యుడు వచ్చి చెబితే నాలుగురోజులు దుకాణం బందుచేయాలని చెబితే తప్పకుండా బందు చేస్తారు. అటువంటప్పుడు వాటికి నష్టపరిహారం ఎవరు యిస్తారు? బందుచేసినప్పుడు కల్లుగీసుకునే కూలీలకు అక్కడ ఉన్న ఆసామి ఆ నాలుగురోజుల కూలి, జీతం ఇవ్వడు. నేను యీ నాలుగురోజులు పనిచేయించుకోవడంలేదు కాబట్టి పని ఇవ్వనని చెబుతాడు. అందరికంటె ఎక్కువ నష్టపడేది అక్కడ పార్శ్రామికుడు. ఈ విధముగా గవర్నమెంటు ఇంటర్ఫియరెన్సు విలయతాండవం చేస్తున్నప్పుడు మాలాంటివారికి భయంవేస్తున్నది. ఇటువంటి క్లాజు పెట్టకముందే వారి ఇష్టంవచ్చినట్లు ఇంటర్ఫియరెన్సు చేసి చిన్న చిన్న కోఆపరేటివు ఎలక్షన్సులోను పంచాయతీ కమిటీ ఎలక్షన్సులోను పోలీసులు ఏమేమి చేసినారో చరిత్ర ఉండగా ఇటువంటి అధికారాలను తీసుకుంటె భవిష్యత్తులో ఎంతటి విషమ పరిస్థితులకు దారితీస్తుందో స్పష్టముగా అర్థంచేసుకుంటాము. ఇటువంటి అధికారాలను తీసుకుంటే వర్యాదమైన పరిస్థితులు వస్తాయని మనవిచేస్తున్నాము. ఈ అధికారాలు తీసుకోవడంమాత్రే చాలా విషాదమైన పరిస్థితులు జ్ఞాపకం వస్తున్నవి. 25 సంవత్సరాల చరిత్రలో పండమెంటలు రైట్సుకొలకు ప్రజాస్వామ్య విశేం ద్రోకతలకు పాటుపడతామని నినాదాలు చేసిన ప్రభుత్వం యీ విధముగా

రెస్ట్రిక్షన్సు పెట్టడం చూస్తే మనం డిక్టటోరియల్ ప్రభుత్వంలో ఉన్నామా లేక బ్యూరాక్రాటిక్కు డెమోక్రసీనా లేక కొంతమంది కమ్యూనలు డెమోక్రాటిక్కు ప్రభుత్వమా అర్థంకాకుండా ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—డెమోక్రసీలో కూడా కమ్యూనలు ఉంటుందా?

Sri T. Purushothama Rao:—That is prevailing to day, Sir. We are seeing that democracy to-day. చెట్టుపన్ను ఎక్కువ చేయడం గురించి ఒకటి చెప్పారు. మేము మాక్సిమం పెట్టాముగాని అంత వేయము అన్నారు. దీనిలో రెండు అర్థాలున్నాయి. శాసనసభలో మేము మాక్సిమం పెట్టుకున్నాముగాని వీలయినంత తక్కువ చేస్తామని లీగలు సేఫ్ గార్డుకోసం పెట్టుకున్నామని ఒక అర్థంవుంది. రెండవ అర్థం ఇప్పుడే మహానందగారుచెప్పారు, రోడ్డు ట్రాన్సుపోర్టువిషయంలో చేశారు. 100 % పెంచుతున్నాము మేముమాత్రం అర్బిట్రరీగా డిసైడు చేస్తామన్నారు. వెంటనే తెల్లవారి రోడ్డు ఆపరేటర్సును పిలిపించుకున్నారు. 100 % పెంచడానికి మాకు అధికారం ఉంది, మీ కండిషన్సు చెప్పండి అని అగ్రిమెంటు మాట్లాడుకున్న తరువాత యెక్కువ సడలింపు చేస్తామని ఆపరేటర్సు తప్పుకున్న పరిస్థితి చూస్తే విషాదకరమైన పరిస్థితి. లెజస్లేషనులో ఉన్నా, లేకున్నా యీ విధమైన ప్లాన్ చేతిలో పెట్టుకొని ఆపరేటర్సుకు గందరగోళమైన పరిస్థితి కల్పిస్తే....

శ్రీ ఎ. వాసుదేవరావు :— కండిషన్సు అంటున్నారు. ఏమి కండిషన్సు?

శ్రీ టి పురుషోత్తమరావు :—వారికి తెలుసును. ఆ రిప్రజెంటేషన్సులో వారుకూడా పోయి వుండవచ్చు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—జగమెరిగిన బ్రాహ్మణునకు జంధ్యం అక్కరలేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—కొన్ని కండిషన్సు పెట్టినారు. సెక్షను 32 క్రింద పవర్సులు టు క్యాన్సిల్ ఆర్ సస్పెండు అన్నారు. దానిలో కొన్ని కండిషన్సు పెట్టారు. ఆఫ్టర్ హోల్డింగు ఏన్ యెంక్వయిరీ అని చెప్పారు. సెక్షను 33 తో పవర్సు టు విత్ డ్రా లైసెన్సు సెక్షన్ 32 లో క్లియర్ కండిషన్సు పెట్టిన తరువాత కండిషన్సు యేమి వస్తాయి? విత్ డ్రాయలు కోసము అధికారాలు తీసుకుంటున్నారు. కంట్రాక్టరు సరెండరు చేస్తే నష్టాన్ని భరించాలి. ప్రభుత్వం విత్ డ్రా చేసుకుంటే కాంపన్సేషను యివ్వరట. ఇది యెక్కడ చట్టమో యేవిధముగా న్యాయం అవుతుందో అర్థం కాకుండా ఉంది ఆబ్ జెక్ట్సులో మెయిన్ కూడా "The Andhra Pradesh Prohibition Act, 1937 declaring that the provisions of the Act, shall cease to be in fo ce in that local area. In other words, it extends to the Telangana area immediately after it is brought into force, while it extends to the Andhra area only as and when the prohibition is lifted in that area. The Bill is intended to give effect to the above proposals." అన్నారు. ఆంధ్రలో ప్రొహిబిషను తీసివేయబడినాటు అమలులోకి రాదు అని వ్రాయవలసిన కారణం యేమిటి? అప్పుడు సమగ్రమైన కండిషన్సు బిల్లులో పొందిక చేసుకోవచ్చునుకదా? ఇప్పుడే యెందుకు అంతే కాకుండా పైవాన్ను మెమోరాండంలో చూపించేటప్పుడు

కూడా ఈ బిల్లు తేవడంవల్ల ఉద్యోగాలు వస్తాయన్నారు. అప్రాక్సిమేటుగా యెన్ని ఉద్యోగాలు వస్తాయో చూపించకుండా "It is not possible to estimate at this stage the exact expenditure that may have to be incurred for the above purposes from the Consolidated Fund of the State." అన్నారు. అంటే కనీసం యెంత ? అవుతుందో తెలియకుండా అదరాబాదరా బిల్లు తేవడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకట్రామి నాయుడు (పార్వతీపురం) :—ప్రొహిబిషను ఆక్టు ఆంధ్రలో ఫెయిలయిన విషయం మంత్రిగారికి కాకుండా అందరికి తెలుసును. అట్లాంటిది మరల మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి తెలంగాణాకు ఒకటి ఆంధ్రకు ఒకటి అని విడదీస్తూ జాయంటుగా కొన్ని చట్టాలంటూ యీ బిల్లు ప్రవేశపెట్టారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రొహిబిషను గురించి తమకు తెలియచేస్తున్నాను. పార్వతీపురంలో ఒక దగ్గర ఒక సారా బట్టి ఉంటే అక్కడ తయారు చేస్తున్నారని ప్రొహిబిషను యినస్పెక్టరు గారికి నేనే స్వయంగా చెప్పడం జరిగింది. వారు నాదగ్గరకు వచ్చి "అయ్యా ఇలాంటి విషయాలలో మీరు జోక్యము చేసుకోవద్దు మనరాష్ట్రములో జరుగుతున్న విషయాలు మీ అందరికి తెలిసినవే అందుచేత వీటిల్లో మమ్ములను ఏమీ అనకండి మీరు press చేస్తే ఉద్యోగాలు చేయలేము" అని నాతో చెప్పారు.

శ్రీ వి. సత్యనారాయణరావు :—ఎవరు చెప్పారు ?

శ్రీ ఎం. వెంకటరామినాయుడు :—అక్కడి Prohibition Inspector పురపాము దగ్గరలోవున్న మెండి కల్లులో జరిగింది. మా గ్రామములో కూడ ఇలాంటి సారాబట్టీ వున్నది. దాన్ని గురించి సబ్ ఇనస్పెక్టరుతో మాట్లాడము జరిగింది. వారు నలుగురు constables ని నాదగ్గరకు పంపించి ఇలాంటి విషయాలలో M. L. As జోక్యము చేసుకోవద్దు అని చెప్పారు. ఆ గ్రామస్థులే complaint చేసినప్పటికి ఇటువంటివి చేయవద్దు అని 4 గురు పోలీసు constables చేత కబురు పంపించారు. Prohibition ని ప్రభుత్వము సరిగా అమలు చేయలేనప్పుడు. వాటికి ఎన్నో చట్టాలు రూపొందించి ఎక్కువ శిక్షలు వేస్తాము అంటే ప్రయోజనము ఏమిటి ? జరుగుతున్న పరిస్థితులను అర్థము చేసుకొని probibition ని scrap చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. మునిస్వామి :— అధ్యక్షా, ఈ బిల్లును తెలంగాణా మిత్రులు కొన్ని విధాల వ్యతిరేకించినా తెలంగాణా ప్రాంతములో పనిచేస్తున్న ఆఫీసర్లకు అనుకూలమైన బిల్లు అని చెప్పక తప్పదు. Prohibition విషయములో ఇంతకు ముందు చేసిన చట్టాల పర్యవసానము ఎలావున్నది చూసినపుడు మొన్న మొన్నవే ఒక విధమైన కట్టడితో prohibition ని అమలుచేయాలనే దృక్పధము తీసుకువచ్చి మార్పు చేసిన దాని ఫలితము ఏమిటి అనేది ఆలోచించి చూసినపుడు ఈనాడు తీసుకు వస్తున్న చట్టము కూడ ఏవిధమైన ప్రతిఫలము ఇస్తుందనేది సులభముగా అర్థము కాగలదు. Prohibition ని పెట్టారు. కాని అక్కడ జరుగుతున్నది ఏమిటి ? Tax రూపకముగానో, punishment రూపకముగానో, జప్తు చేస్తేనో ప్రభుత్వానికి డబ్బు వస్తుందని ఆశిస్తున్నారో అంత ధనము ప్రభుత్వానికి అందదం

లేదనేది అర్థమవుతున్నది. ఆంధ్ర ఏరియాలో ఎన్ని రకాల cases పెడుతున్నారు? దానివల్ల వచ్చే డబ్బు ఎంత? ఎందుకు విఫలమవుతున్నది? ఎవరు దీనివల్ల benefit అవుతున్నారు? అనేది గుర్తిస్తే ఒకే ఒక పాయింటు చెబుతున్నాను. మేము చెప్పిన వారికి Prohibition Department లో constable ఉద్యోగము కాని, సబ్-ఇనస్పెక్టరు ఉద్యోగముగాని ఇస్తే ప్రభుత్వముదగ్గర జీతము తీసుకోకుండా నెలకు 200 రూ॥లు ప్రతి కేటగరీ ప్రభుత్వానికి యిచ్చే ఏర్పాటు చేయగలిగిన స్థితిలో వున్నాము అని మనవి చేస్తున్నాను ఈ నాడు prohibition staff కి ఆంధ్రప్రదేశ్ లో జీతము అవసరంలేదు. ఒక్కొక్క స్టేషన్ నెలకు 5 వేలు 7 వేలు రూపాయలు సంపాదిస్తున్నది. అంటే కాదు అని చెప్పడానికి వెనుకంజ వేయలేరు. ఈ నాడు తెచ్చే చట్టము ప్రజలకు, ప్రభుత్వానికి ఏ విధంగాను ఉపయోగముగా లేదు. ఉద్యోగస్థులకు మాత్రమే ఉపయోగిస్తుంది. ఈ నాడు కొన్ని జిల్లాలలో కట్టడి చేశారు. కాని కల్లు అంగడి పెట్టుకొన్నవారు 100 రూ॥ లు ఇస్తే unauthorised licence ఇచ్చి అమ్ముకోమంటున్నారు. ఈ విధంగా restrictions పెట్టడము వల్ల ఉద్యోగస్థులలో corruption ఎక్కువయిపోయి ప్రజలనుంచి ఎక్కువ డబ్బును వసూలు చేసుకోడానికి అవకాశము కలుగుతున్నది. తెలంగాణాలో కల్లుసారాయి దొరికే అవకాశం వున్నది. గీత కార్మికులమీద tax వేయడం, ఆల్కహాలు తయారు చేసేవారిమీద tax వేయడము మొదలు పెడితే ఎండ్రిన్ ఉపయోగించి సారాయిని తయారుచేయడానికి పూనుకొంటారు. దానివల్ల ఎంత డబ్బు సంపాదించడానికి అవకాశము వుంటుందో, ఎంతమందిని చంపగలుగుతారో ఆలోచించండి. ఈనాడు ఆంధ్ర ఏరియాలో జరుగుతున్న అన్యాయాలన్నీ తెలంగాణాకు తీసుకొని వచ్చేది ఈ బిల్లు అని మనవి చేస్తున్నాను. ఈ నాడు prohibition utter failure అని మంత్రిగారు ఒప్పుకొన్నారు.

శ్రీ పి. సత్యనారాయణరావు :— నేను ఒప్పుకొనలేదు.

శ్రీ కె. మునిస్వామి :— ఈ పరిస్థితులలో ఇటువంటి చట్టమును తీసుకుని రావడము అన్యాయము. అభివృద్ధి పనులకు కావలసిన ఆర్థిక వనరులను పొందాలి అంటే prohibition ని scrap చేయడము మంచిది అలాంటిది ఆలోచించకుండా కట్టుదిట్టాలు పెట్టి ఈ బిల్లును ప్రతిపాదించినంతమాత్రాన ప్రజలకు ఉపయోగ పడదు. Prohibition అని కట్టడులు అన్నీ పెట్టి త్రాగుడును allow చేసినపుడు test చేయించి ఆల్కహాలు, సారాయి సప్లైచేస్తే ఆరోగ్యదాయకముగా వుంటుంది. అట్లాకాకుండా ఎప్పుడైతే ఇటువంటి పరిస్థితులు ఏర్పాటు చేశారో అప్పుడు 10 bottles ని 100 bottles గా తయారుచేసేంత అవకాశాలుంటాయి. ఈ బిల్లును public opinion కి refer చేయాలని, లేకపోతే రీజినల్ కమిటీకి పంపించడమో చేయాలని మనవిచేస్తూ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, ఈ బిల్లు విషయములో తెలంగాణా మిత్రులలో కొంత అభిప్రాయభేదాలు కలిగివున్నా మునిస్వామిగారు చెప్పినట్లు అధికారులు మాత్రము చాల హుందాతనముగా స్వీకరిస్తారని మనవిచేస్తున్నాము.

సారాయి తయారుచేసే distelleries గురించి. దానివల్ల ఉత్పన్నమైన సాధక బాధకాలను గురించి మిత్రులు వివరముగా తెలియచేశారు. ఈ distelleries units కి వాడవలసిన మొలాసిస్ మనదగ్గర లేదని, కావలసిన ఉత్పత్తి సాధన తయారుకాలేదని మంత్రిగారు అనేకసార్లు కూడ తెలియచేసినమాట వాస్తవము. Distellaries units ఎక్కువ చేస్తాము. చేసిన తరువాత పెర్మిట్స్ ద్వారా sale చేయించేదానికి పూనుకొంటాము అంటున్నారు.

(The House then adjourned till Half-Past Eight of cl ck on Friday, the 12th July, 1968)